


# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 18 జూన్ 2021 సంపుటి : 02 సంచిక :330 పేజీలు : 4 వెల : రూ 3-00


## జులై 1 నుంచి రెండో విడత

# నాడు-నేడు పనులు ప్రారంభం

నూతన విద్యావిధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు ఎనలేని మేలు

నూతన విద్యావిధానం అమలు కోసం కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశం

నాడు-నేడుపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి: విద్యాశాఖ, అంగన్‌వాడీల్లో నాడు?నేడుపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నూతన విద్యా విధానంపై సమీక్షించిన సీఎం.. నూతన విద్యా విధానం అమలు కోసం కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రెండేళ్లలో కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, దీని కోసం అయ్యే ఖర్చుతో వివరాలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు.నూతన విద్యా విధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు ఎనలేని మేలు జరుగుతుందని.. ఇప్పటివారికే కాదు, తర్వాత తరాలకు విశేష ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. ఉపాధ్యాయుల్లో, ఇతర భాగస్వాముల్లో అవగాహన, చైతన్యం కలిగించాలని సీఎం సూచించారు. నూతన విద్యా విధానంవల్ల జరిగే మేలును వారికి వివరించాలన్నారు. మండలానికి ఒకటి లేదా రెండు జూనియర్ కాలేజీలు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆట స్థలం లేని స్కూళ్లకు నాడు-నేడు కింద భూమి కొనుగోలు, వచ్చే ఏడాది నుంచి విద్యా కానుకలో అదనంగా స్పోర్ట్స్ దుస్తులు, షూ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే..స్కూళ్లు,అంగన్వాడీల్లో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించడం లేదు.ఒక్క సెంటర్‌ను కూడా మూసివేయడం లేదు.ఈ రెండు అంశాలను పరిగణలోకి తీసుకునే మనం మార్పులు చేస్తున్నాం. రెండు రకాల స్కూళు ఉండాలన్నది మన లక్ష్యం. పీపీ1, పీపీ2, ప్రీపరేటరీ క్లాస్, ఒకటి, రెండు తరగతులు ఒకటిగానూ ఉంటారు. వీరందరికీ కిలోమీటరు పరిధిలోపు వీరికి స్కూలు ఉంటుంది. మిగిలిన తరగతులు అంటే.. 3 నుంచి10 వ తరగతి వరకూ సమీపంలోనే ఉన్న హైస్కూల్‌పరిధిలోకి తీసుకురావాలి. ఆ స్కూలు కూడా కేవలం 3 కి.మీ పరిధిలో ఉండాలి.ఉపాధ్యాయుడు, విద్యార్థి నిష్పత్తి హేతుబద్ధంగా ఉండడం అన్నది ఈ విధానంలో ప్రధాన ఉద్దేశం.నలుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు లేదా ఎక్కువ సంఖ్యలో ఉన్న పిల్లలకు ఒకరే ఉపాధ్యాయుడు ఉండడం సరికాదు. ఒకే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు బోధించే విధానం సరికాదు.ఫౌండేషన్ కోర్సులో ఇది చాలా అవసరం?ఎందుకంటే 8 సంవత్సరాలలోపు పిల్లల మానసిక వికాసం చాలా అవసరం8 సంవత్సరాలలోపు పిల్లల్లో నూరుశాతం మెదడు అభివృద్ధి చెందుతుంది. ఆ వయస్సులో వారిలో నైపుణ్యాలను మెరుగుపర్చాలిఈ వయస్సులో ఉన్న పిల్లల సంఖ్యకు తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలి3 కిలోమీటర్ల లోపు హైస్కూల్ పరిధిలోకి తీసుకొచ్చే కార్యక్రమం ఎవరూ వేలెత్తి చూపేదిగా ఉండకూడదుఅలాగే ఒకేచోట ఎక్కువ క్లాస్ రూంలు పెట్టడం సరికాదు ఎన్‌ఈపీ(నేషనల్ ఎడ్యుకేషన్ ప్లాన్) ప్రకారం.. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాలు కల్పన మన లక్ష్యం.ఆ మేరకు పిల్లలకు విద్య అందించేదిగా మన విద్యా విధానం ఉండాలి.మనం చేస్తున్న పనులన్నీ కూడా తలెత్తుకుని చేస్తున్న పనులు. తలదించుకుని చేస్తున్న పనులు కావు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. ఉపాధ్యాయులుకు మంచి జరుగుతుందని చెప్పండి పిల్లలకు కూడా మంచి జరుగుతుందని వివరించండి.నూతన విద్యావిధానంలో ఒక స్కూల్ మూతపడ్డం లేదుఒక్క ఉపాధ్యాయుడ్ని కూడా తీసేయడం లేదు.అంతిమంగా అదే సందేశం పోవాలిఇంగ్లీషు మీడియంలో చెప్పాలని ఆరాటపడుతున్నాంపిల్లలకు మంచి విద్య అందించాలని తపన పడుతున్నాం.. చిత్తశుద్ధితో పనిచేస్తున్నాంపెద్ద ఎత్తున డబ్బులు వెచ్చిస్తున్నాం ముందు తరాలకు మేలు జరిగేలా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. ఇదే విషయాన్ని చెప్పండి. ప్రస్తుతం విద్యావ్యవస్థను అభివృద్ధి చేస్తున్నాం, గొప్ప కార్యక్రమం చేపడుతున్నాం, సానుకూల దృక్పథంతో పనిచేయండి. నూతన విద్యావిధానంపై అందరిలో అవగాహన, చైతన్యం కలిగించండి.ఎవరైనా సందేహాలు వ్యక్తంచేస్తే అధికారులు వారికి తగిన సమయం కేటాయించి వారి సందేహాలు తీర్చండిఉన్నతాధికారులు చిరునవ్వు, ఓపికతో వారికి కొత్త విద్యావిధానం లక్ష్యాలను, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరించండి. భాగ స్వాములైన టీచర్లను, ప్రజాప్రతినిధులను అందరినీ పరిగణలోకి తీసుకుని వారికి వివరాలు తెలియజేసి వారిలో అవగాహన కలిగించండి. వచ్చే సమావేశానికల్లా ఈ నూతన విద్యా విధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలు, ఏర్పాటు చేయాల్సిన మౌలిక సదుపాయాలు, అయ్యే ఖర్చుపై కార్యాచరణప్రణాళిక తయారుచేయాలి.రెండేళ్లలో ఈకార్యక్రమాలన్నీ పూర్తికావాలిఅంగన్వాడీల్లో నాడు?నేడుఅంగన్వాడీలు కూడా నాడు?నేడులో భాగం. దీనికి కూడా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించండి2 సంవత్సరాలలోపు అనుకున్న కాన్సెప్ట్ పూర్తి కావాలివ్యవసాయం, ఆరోగ్యం, విద్యా రంగాల్లో సమూల మార్పు తీసుకొస్తున్నాం ఐదేళ్లలో వెనక్కి తిరిగి చూసుకుంటే ఈ మూడు రంగాల్లో మనం చేసిన ప్రగతి కనిపించాలిసాచ్యురేషన్ పద్ధతిలో అంగన్వాడీలు 55 వేల అంగన్వాడీల్లో మనం ఎక్కడా తగ్గించడం లేదుఫౌండేషన్ స్కూల్ కాన్సెప్ట్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందిఅందరూ ఇదే ఫాలో అవ్వాలి5వ తరగతి వరకు 18 సబ్జెక్టులు ఒక ఎస్‌జీటీ టీచర్ డీల్ చేయలేడుప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ అవసరంఆట స్థలంలేని స్కూళ్లకు నాడు? నేడు కింద భూమిని కొనుగోలు చేయాలని సీఎం ఆదేశం. వచ్చే ఏడాది ప్రస్తుతం విద్యాకానుకలో ఇస్తున్న దానికంటే అదనంగా స్పోర్ట్స్ డ్రస్, షూలు ఇచ్చే అంశాన్ని పరిశీలించండి. పాఠశాల లైబ్రరీల్లో మంచి ఇంటర్నెట్ సదుపాయం అందించాలన్న సీఎం. జులై 1 నుంచి రెండో విడత నాడు? నేడు ప్రారంభం?స్కూళ్లలో నాడు ? నేడుపై తెలంగాణ అధికారులు సంప్రదించారన్న విద్యాశాఖ అధికారులు. ?తెలుగువారు ఎక్కడున్నా వారికి మంచి జరగాలన్న సీఎం. ?విద్యాకానుకలో భాగంగా ఇవ్వనున్న డిక్షనరీని చూపించిన అధికారులుఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ కృతికా శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వశిక్షా అభయాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి, ఆర్థికశాఖ కార్యదర్శి గుల్జార్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఒక్క ఉపాధ్యాయుడిని కూడా తొలగించం: సీఎం జగన్



అమరావతి: స్కూళ్లు, అంగన్‌వాడీల్లో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించడం లేదని.. ఒక్క సెంటర్‌ను కూడా మూసివేయడం లేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. నూతన విద్యా విధానంలో ఒక్క స్కూల్ కూడా మూతపడ్డం లేదని.. ఒక్క ఉపాధ్యాయుడిని కూడా తీసేయడం లేదని సీఎం తెలిపారు. రెండు రకాల పాఠశాలలు ఉండాలన్నది లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.గురువారం ఆయన నాడు?నేడుపై సమీక్ష నిర్వహించారు. నూతన విద్యా విధానం అమలు కోసం కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రెండేళ్లలో కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, దీని కోసం అయ్యే ఖర్చుతో వివరాలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. నూతన విద్యా విధానం వల్ల ఉపాధ్యాయులకు, పిల్లలకు ఎనలేని మేలు జరుగుతుందని.. ఇప్పటివారికే కాదు, తర్వాత తరాలకు విశేష ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు."పీపీ1, పీపీ2, ప్రీపరేటరీ క్లాస్, ఒకటి, రెండు తరగతులు ఒకటిగానూ ఉంటారు. వీరందరికీ కిలోమీటరు పరిధిలోపు వీరికి స్కూలు ఉంటుంది. మిగిలిన తరగతులు అంటే.. 3 నుంచి10 వ తరగతి వరకూ సమీపంలోనే ఉన్న హైస్కూల్‌పరిధిలోకి తీసుకురావాలి. ఆ స్కూలు కూడా కేవలం 3 కి.మీ పరిధిలో ఉండాలి. ఉపాధ్యాయుడు, విద్యార్థి నిష్పత్తి హేతుబద్ధంగా ఉండడం అన్నది ఈ విధానంలో ప్రధాన ఉద్దేశం. నలుగురు విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు లేదా ఎక్కువ సంఖ్యలో ఉన్న పిల్లలకు ఒకరే ఉపాధ్యాయుడు ఉండడం సరికాదు. ఒకే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు బోధించే విధానం సరికాదని" ఆయన పేర్కొన్నారు.ఫౌండేషన్ కోర్సులో ఇది చాలా అవసరమని.. ఎందుకంటే 8 సంవత్సరాలలోపు పిల్లల మానసిక వికాసం చాలా అవసరమన్నారు. 8 సంవత్సరాలలోపు పిల్లల్లో నూరుశాతం మెదడు అభివృద్ధి చెందుతుందని.. ఆ వయస్సులో వారిలో నైపుణ్యాలను మెరుగుపర్చాలన్నారు. ఈ వయస్సులో ఉన్న పిల్లల సంఖ్యకు తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలన్నారు. 3 కిలోమీటర్ల లోపు హైస్కూల్ పరిధిలోకి తీసుకొచ్చే కార్యక్రమం ఎవరూ వేలెత్తి చూపేదిగా ఉండకూడదన్నారు. అలాగే ఒకేచోట ఎక్కువ క్లాస్ రూంలు పెట్టడం సరికాదని సీఎం అన్నారు.

## విశాఖ కేంద్రంగా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఏర్పాటు ఖాయం

ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌కు తగ్గట్టు విశాఖ కేంద్రంగా అభివృద్ధి పనులు

ఎంపీ విజయసాయిరెడ్డి



విశాఖపట్నం: విశాఖ కేంద్రంగా ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ ఏర్పాటు ఖాయమని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌కు తగ్గట్టు విశాఖ కేంద్రంగా అభివృద్ధి పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. భూమి విలువ ఆధారంగా ఇంటిపన్ను పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. మురికివాడల రహిత నగరంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన అమలు చేస్తామని చెప్పారు. విశాఖలో భూములు తాకట్టు పెడుతున్నారని దుష్ప్రచారం జరుగుతుందని ఆయన మండిపడ్డారు.ఇది ఈ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెట్టిన పద్ధతి కాదని.. కేంద్రం నుంచి నిధులు తీసుకొనేటప్పుడు ఆస్తులు గ్యారెంటీ చూపించడం సర్వసాధారణమని విజయసాయిరెడ్డి వివరించారు. జెఎన్ఎన్‌యుఆర్ఎం ఇళ్ల మరమ్మతులకు ఒక్కో ఇంటికి పదివేల రూపాయలు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. నగరంలోని మొత్తం ఎనిమిది కన్వెన్షన్ సెంటర్లు నిర్మిస్తామని వెల్లడించారు. ఒక్కో జోన్‌లో ఐదు కోట్లు చొప్పున వ్యయం అంచనాలతో కన్వెన్షన్ సెంటర్లు నిర్మిస్తామన్నారు. విశాఖలో తాగునీటి సమస్య లేకుండా రూ.500 కోట్లతో అభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నామని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

## 2 నుంచి 4 వారాల్లోగా.. మహారాష్ట్రలో థార్డ్ వేవ్

ముంబై: సెకండ్ వేవ్‌తో అతలాకుతలం అయిన మహారాష్ట్రకు మళ్లీ గడ్డ రోజులు సమీపిస్తున్నాయి. కోవిడ్ థార్డ్ వేవ్ ఆ రాష్ట్రాన్ని మరో రెండు లేదా నాలుగు వారాల్లో తాకనున్నట్లు ఆ రాష్ట్ర టాస్క్ ఫోర్స్ వార్నింగ్ ఇచ్చింది. కానీ థార్డ్ వేవ్‌లో చిన్నారులపై పెద్దగా ప్రభావం ఉండదని ఆ టాస్క్ ఫోర్స్ చెప్పింది. మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ అంచనాలు చేసినట్లు తెలుస్తోంది. సెకండ్ వేవ్ కన్నా రెట్టింపు సంఖ్యలో థార్డ్ వేవ్ పాజిటివ్ కేసులు నమోదు అవుతాయని అంచనా వేస్తున్నారు. సుమారు 8 లక్షల మందికి వైరస్



సోకే ప్రమాదం ఉందన్నారు. దాంట్లో కేవలం 10 శాతం కేసులు పిల్లల్లో నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి. బ్రిటన్‌లోనూ సెకండ్ వేవ్ ముగిసిన నాలుగు వారాలకు థార్డ్ వేవ్ వచ్చిందని, అదే రీతిలో మనకు ప్రమాదం పొంచి ఉన్నట్లు టాస్క్ ఫోర్స్ సభ్యుడు డాక్టర్ శషాంక్ జోషీ తెలిపారు.మహారాష్ట్రలో ప్రస్తుతం అయిదు దశల్లో అన్‌లాక్ ప్రక్రియ జరుగుతున్నది. నాగపూర్, పుణెతో పాటు 15 జిల్లాలో ఆంక్షలు సడలించారు. ముంబైతో పాటు థానే, వాసాయి, కళ్యాణ్ ప్రాంతాల్లో ఆంక్షలు మరోలా ఉన్నాయి. మరో 34 జిల్లాల్లో వేర్వేరుగా అన్‌లాక్ ప్రక్రియ అమలు చేస్తున్నారు.

## రైతుల సమస్యలపై చంద్రబాబు లేఖ విడ్డూరం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి: ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత చంద్రబాబు అసత్య ప్రచారం చేస్తున్నారని ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. గురువారం ఆయన తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రైతుల పట్ల ప్రతిపక్షం కపటప్రేమ కనబరుస్తోందని దుయ్యబట్టారు. రైతుల సమస్యలపై చంద్రబాబు లేఖ రాయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. టీడీపీ హయాంలోని బకాయిలను తమ ప్రభుత్వం తీర్చిందని గుర్తు చేశారు.టీడీపీ హయాంలోని చీకటి రోజులు ఇంకా ప్రజలు మరిచిపోలేదన్నారు. ప్రజా జీవనాన్ని ఒక గాడిమీదకు తీసుకొచ్చిన ప్రభుత్వం మాదని తెలిపారు. కౌలు రైతులకు టీడీపీ హయాంలో చేసిందేమీ లేదని.. చంద్రబా బు లేఖలో రాసిన అంశాలన్నీ అబద్ధాలు, అవాస్తవాలు అని ఆయన కొట్టిపారేశారు. "సీఎం వైఎస్ జగన్ పాలన రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపింది. విత్తనం దగ్గర నుంచి విక్రయం వరకు రైతుకు లాభసాటిగా ఉండాలి. రైతులు తమ సొంత కాళ్లపై నిలబడాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని" సజ్జల అన్నారు. ఆదాయపు పన్ను విషయ ంలో కూడా దుష్ప్రచారం చేస్తున్నారని.. కేంద్రం, 15వ ఆర్థిక సంఘం సూచనలనే అమలు చేస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి వివరించారు.

## టీడీపీ నేతల హత్య వెనక ఎమ్మెల్యే కాటసాని హస్తం: చంద్రబాబు



అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. పట్టపగలే తెలుగుదేశం కార్యకర్తలను హతమారుస్తున్నారని... పోలీసు వ్యవస్థ పనిచేస్తుందో, లేదో అనుమానం కలుగుతోందని తెలిపారు. కర్నూలు జిల్లా గడివేముల మండలం పెసరవాయిలో పట్టపగలే టీడీపీ నాయకులు నాగేశ్వరరెడ్డి, ప్రతాపరెడ్డిని కారుతో ఢీకొట్టి, వేటకొడవళ్లతో హతమార్చడం దారుణమన్నారు. అసలు వారు మనషులా...నరరూప రాక్షసులా! అని టీడీపీ అధినేత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హత్యల వెనక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు.ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన పోలీసు వ్యవస్థ అధికారపార్టీకి తొత్తుగా మారిందని మండిపడ్డారు. ఇటువంటి ఫ్యాక్షనిజం పోకడలతో ఏం సంకేతాలు ఇవ్వాలనుకుం టున్నారని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 30మంది టీడీపీ కార్యకర్తలను హతమార్చారన్నారు. దేశంలో మరెక్కడా ఇటువంటి అవాంఛనీయ ఘటనలు లేవని తెలిపారు. రాష్ట్రం జరుగు తున్న హత్యాకాండకు వైసీపీ ప్రభుత్వం, పోలీసులదే బాధ్యత అని అన్నారు. రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదు..కబడ్దార్ జాగ్రత్తగాఉండండి అంటూ హెచ్చరించారు. మృతుల కుటుంబాలకుతెలుగుదేశంపార్టీఅండగానిలు స్తుందనిచంద్రబాబునాయుడుభరోసా ఇచ్చారు.

# సంపాదకీయం

శుక్రవారం 18 జూన్ 2021

## సీపీఎంలో పెరుగుతున్న నేరచరితులు

సమకాలీన పరిస్థితుల్లో నేరచరితులు, కోట్లకు పడగలెత్తిన ప్రజాప్రతినిధులు లేని రాజకీయాలను ఊహించలేం. అసలు అలాంటి ఆలోచన చేయడమే అత్యాశ అవుతుంది. ప్రాంతీయ పార్టీలు, జాతీయ పార్టీల్లో కొంతవరకు ఇటువంటి పరిస్థితులను చూడగలం. కానీ సిద్ధాంత నిబద్ధత, క్రమశిక్షణ, అభ్యుదయ భావాలు గల, ప్రజల కోసం నిరంతరం పోరాటాలు చేసే పార్టీల్లోనూ ఇలాంటి పరిస్థితులు ఇప్పుడు చూస్తున్నాం. ఇటీవల జరిగిన అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కేరళ విలక్షణతను ప్రదర్శించింది. నాలుగున్నర దశాబ్దాల చరిత్రను తిరగరాస్తూ అక్కడి ప్రజలు అధికార పార్టీకి రెండోసారి అధికారాన్ని అప్పగించారు. దేశవ్యాప్తంగా వామపక్ష ప్రాభవం కొడిగడుతున్న వేళ కేరళ ప్రజలు వామపక్ష కూటమిని గెలిపించి దానికి జీవం పోశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా నీతి, నిజాయతీ, సచ్ఛరిత గల, మచ్చలేని నాయకులు మంత్రులు కావాలని కోరుకోవడం సహజం. కానీ పినరయి విజయన్ పూర్తిగా కొత్తవారితో ఏర్పాటు చేసిన మంత్రివర్గాన్ని చూసిన తరవాత ఇలాంటి అభిప్రాయం కలగదు. ఇది ఆందోళన, ఆవేదన కలిగించే విషయం. దిగజారుతున్న ప్రజాస్వామ్య, నైతిక విలువలకు నిదర్శనం. మే 20న ప్రమాణం చేసిన 20 మంది కేరళ మంత్రుల్లో దాదాపు 65 శాతం మంది నేరచరితులే. ఇది ఎవరో గిట్టని వారు చెప్పిన విషయం కాదు. మంత్రుల ఎన్నికల అఫిడవిట్లను లోతుగా పరిశీలించిన ప్రజాస్వామ్య సంస్కరణల సంఘం (ఏడీఆర్- అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్), కేరళ వాచ్ తేల్చిన అంశమిది. కేవలం మంత్రులే కాదు స్వయంగా ముఖ్యమంత్రి పినరయి విజయన్ పైనే క్రిమినల్ కేసులు ఉండటం గమనార్హం. ఇక ముఖ్యమంత్రి అల్లుడు, తొలిసారి శాసనసభ కు ఎన్నికైన పి.ఎ. మహమ్మద్ రియాస్ పైన క్రిమినల్ కేసులున్నాయి. విద్యార్థి సంఘ నాయకుడిగా రాజకీయ అరంగ్రేటం చేసిన రియాస్ బేపూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. కేసులున్నప్పటికీ ఆయనకు తన మామ, ముఖ్యమంత్రి అయిన పినరయి విజయన్ కీలకమైన పీడబ్ల్యూడీ, పర్యాటక శాఖలను కేటాయించారు. సీపీఎంకు చెందిన పి.రాజీవ్, వి.శివన్ కుట్టి, సాజి చెరియన్, వి.ఎన్.వాసవన్, ఆర్. బిందు, వీణా జార్జ్, వి. కె.ఎన్. బాలగోపాల్, కె.రాధాక్రిష్ణన్, ఎంవీ గోవిందన్ మాస్టర్ లపై క్రిమినల్ అభియోగాలు ఉన్నాయి. కేవలం సీపీఎంకు చెందిన మంత్రులే కాకుండా మంత్రివర్గంలోని ఇతర పార్టీల మంత్రులపైనా క్రిమినల్ కేసులు ఉండటం గమనార్హం. సీపీఐకు చెందిన పి.ప్రసాద్, జె.చించురాణి, జి.ఆర్. అనిల్, కె.రాజన్ నేరచరిత కలిగి ఉన్నట్లు ఏడీఆర్ పేర్కొంది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్ సీ పీ) కు చెందిన ఏకైక మంత్రిఎ.కె.నసీంద్రన్ పైనా క్రిమినల్ అభియోగాలు నమోదయ్యాయి. ఇండియన్ నేషనల్ లీగ్ (ఐ ఎన్ ఎల్)కు చెందిన ఏకైక మంత్రి అహ్మద్ దేవర్కోల్ విల్ పైనా అభియోగాలను పోలీసులు నమోదు చేశారు. తిరువళ్ల నుంచి ఎన్నికైన జనతాదళ్ (సెక్యులర్) పార్టీకి చెందిన కె.క్రిష్ణన్ కుట్టి నేరచరితుడే. తిరువనంతపురం వెస్ట్ నుంచి జేకేసీ (జనాధిపత్య కేరళ కాంగ్రెస్) పార్టీ తరఫున ఎన్నికైన ఆంటోనీ రాజ్ సైతం నేర అభియోగాలను ఎదుర్కొంటున్నారు. ఇడుక్కి నుంచి అసెంబ్లీకి ఎన్నికైన కేఎంసీ పార్టీ కేరళ కాంగ్రెస్ (మణి) ఎమ్మెల్యే రోజీ అగస్టిన్ కూడా నేరచరితను కలిగి ఉన్నారు. నేషనల్ సెక్యులర్ కాన్ఫరెన్స్ (ఎన్ ఎస్ సి) పార్టీకి చెందిన వి. అబ్దుల్ రహమాన్ కూడా అభియోగాలను ఎదుర్కొంటున్నారు. కేసులు ఉన్నంత మాత్రాన తాము నేరస్తులు కాదన్న వాదన్న ఆయా మంత్రుల నుంచి వినపడవచ్చు. దీనిని పూర్తిగా తోసిపుచ్చడం కూడా కష్టమే. ఈ వాదన సంప్రదాయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు చేయడంలో అర్థముంది. ఎందుకంటే అవి వ్యక్తిమీద ఆధారపడ్డ పార్టీలు. కానీ వామపక్షాలు ఇందుకు భిన్నమైనవి. అవి వ్యక్తిమీద ఆధారపడిన పార్టీలు కావు. సిద్ధాంత బలం గల, క్రమశిక్షణకు, నైతిక విలువలకు పెద్దపీట వేసే నిబద్ధత గల పార్టీలు. వాటి నుంచి వచ్చే ఇలాంటి సమర్థింపులను ప్రజలు హర్షించలేరు.

# వీర విధేయులకు పెద్ద పీట

కడప, జూన్ 17, (న్యూస్ పల్స్) సుదీర్ఘ నిరీక్షణ కూడా ఒక్కోసారి అద్భుతమైన వరాలను ఇస్తుంది. ఆదరించేవారు ఉండాలి కానీ కడపటి పంక్తి అయినా విందు భోజనమే దొరుకుతుంది. ఇపుడు వైసీపీలో దురదృష్టవంతులు అంటూ అంతా సెటైర్లు వేసిన వారి జాతకాన్ని ఒక్కసారి గిర్రున న తిప్పే పనిలో జగన్ ఉన్నారుట. వారికి కూడా మంచి అవకాశాలు ఇచ్చి తానున్నాను అనిపించుకుంటారుట. వైసీపీకి ఇపుడు చేతినిండా పదవులు ఉన్నాయి. అలాగే ఆశావహులు కూడా పెద్ద ఎత్తున ఉన్నారు. కానీ జగన్ దగ్గర ఉన్న లిస్ట్ లోని వారికే బెర్తులు ఖాయమని అంటున్నారు. ఆయన ఎమ్మెల్యే అవుదామనుకున్నారు. దాని కోసం ఇల్లూ ఒళ్ళూ గుల్ల చేసుకుని పన్నెండేళ్ల పాటు సుదీర్ఘ పోరాటమే చేశారు. కానీ అది అందని పండే అయింది. ఇక విశాఖ మేయర్ ఖాయమనుకున్న వేళ అది కూడా చివరి నిముషంలో జారిపోయింది. మొత్తానికి పార్టీని జగన్ని నమ్ముకుని పనిచేసుకుంటూ వస్తున్న విశాఖ నగర వైసీపీ ప్రెసిడెంట్ వంశీక్రిష్ణ యాదవ్ కి జగన్ అభయం ఇచ్చారు. నీకు నేనున్నాను అంటూ గట్టి భరోసావే ఇచ్చారు. ఇపుడు ఇచ్చిన మాట ప్రకారం వంశీకి ఎమ్మెల్సీ పదవి కంఫర్మ్ చేశారు అంటున్నారు. ఆలస్యం అయినా కూడా ఆరేళ్ళ పాటు హాయిగా పెద్దల సభలో కొలువుతీరే చక్కని పదవి వంశీకి దక్కుతోందని ఆయన అనుచరులు సంబరాలే చేసుకుంటున్నారు. ఇక గుంటూరు జిల్లాలో ఉన్న మరో ఇద్దరు నేతల కథ కూడా సుఖాంతం అవుతోంది అంటున్నారు. వారిలో ఒకరు లేళ్ళ అప్పిరెడ్డి. ఆయన పార్టీ కోసమే పనిచేస్తూ పదవి అన్న ఊసు కూడా తెలియకుండా కాలాన్ని కొలుస్తున్నారు. ఆయన జగన్ కి వీర విధేయుడుగా ఉన్నారు. అలాగే చిలకలూరిపేట నుంచి 2014 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన మర్రి రాజశేఖర్ కి 2019 ఎన్నికల వేళ ఎమ్మెల్సీ ఇస్తామని జగన్ చెప్పారు. అలాగే మంత్రిని చేస్తామని కూడా హామీ ఇచ్చారు. ఇపుడు ఆయనకు కూడా మంచి రోజులు వచ్చేశాయట. ఈ ఇద్దరూ కూడా ఎమ్మెల్సీలు అవడం ఖాయమే అని వైసీపీ వర్గాలు చెబుతున్నారు. తనను నమ్మి వెంట నడచిన వారికి ఎప్పటికీ అన్యాయం జరగదు అన్నదే జగన్ ఇచ్చే సందేశం అంటున్నారు. ఒక రోజు అటూ ఇటూ అయినా పదవి మాత్రం ఖాయమని కూడా చెబుతున్నారు. తాను అందరినీ పట్టించుకుంటానని టైమ్ వచ్చినపుడు తానే వారికి పదవులు ఇస్తానని జగన్ చెబుతున్నారు. పెద్దల సభలో లోకల్ బాడీ కోటాలో 11, గవర్నర్ కోటాలో నాలుగు, ఎమ్మెల్యేల కోటాలో మూడు పదవులు తొందరలో ఖాళీ అవుతున్నాయి. ఈసారి ఇచ్చే పదవులు అన్నీ కూడా పార్టీలో మొదటి నుంచి ఉన్న వారికీ, వీర విధేయులకే కేటాయించాలి అన్నది జగన్ ఆలోచనగా చెబుతున్నారు. దాంతో ఏళ్ళ కొద్దీ బ్యాడ్ లక్ ని నెత్తిన మోస్తున్న చాలా మంది వైసీపీ నేతలకు ఈ తడవ రాజయోగం పట్టనుంది అంటున్నారు.

## సేవా కార్యక్రమాలతో దూసుకెళుతున్న వాసుపల్లి

విశాఖపట్టణం, జూన్ 17, (న్యూస్ పల్స్) విశాఖ సౌత్ నుంచి రెండు సార్లు టీడీపీ తరఫున గెలిచి ఇపుడు వైసీపీకి మద్దతు ప్రకటించిన వాసుపల్లి గణేష్ కుమార్ తన స్టైల్ ఎపుడూ సెపరేటే అంటారు. ఆయన ముందు డిఫెన్స్ లో పనిచేశారు. ఆ మీదట స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. ఇక 2009లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు. మొత్తానికి ఆయనలో సేవాభావం మాత్రం అలాగే ఉంది. అందుకే మిగిలిన ఎమ్మెల్యేల కంటే కూడా ఆయన డిఫరెంట్ అని ఎపుడూ అనిపించుకుంటున్నారు. ఇక ఏ పార్టీలో ఉన్నా కూడా తన ఐడెంటిటీని కోల్పోని వాసుపల్లి గణేష్ కుమార్ తాజాగా చేసిన పనికి క్యాడర్ ఫిదా అవుతోందిట. తన నియోజకవర్గంలో ఉన్న 14 వార్డులలోని ముఖ్యమైన క్యాడర్ ని గుర్తించి వారికి పెద్ద ఎత్తున ఆర్థిక సాయం చేయడం ద్వారా వాసుపల్లి గణేష్ కుమార్ తాజాగా వార్తల్లోకి ఎక్కారు. ప్రతీ వార్డులో ఇరవై మంది దాకా ముఖ్య కార్యకర్తలను ఎంపిక చేసి ఒక్కొక్కరికీ అయిదు వేల రూపాయల దాకా ఎమ్మెల్యే ఆర్థిక సాయం చేశారు. కరోనా వేళ వారంతా ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకుని మరీ ఇలా 14 లక్షల రూపాయలను తన సొంత డబ్బు నుంచి బయటకు తీసి ఆదుకోవడం అంటే విశేషమే మరి. ఇక ఎమ్మెల్యే తన నియోజకవర్గం వరకూ ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రజలకు ఉపయోగకరమైన సేవా కార్యక్రమాలను చేస్తూ వస్తున్నారు. కరోనా దెబ్బకు ఇంట్లో ఆకలితో పోరాటం చేస్తున్న వారికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిత్యావసరాలను ఇచ్చి ఆదుకుంటున్నారు. అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాల విషయంలో కూడా ఆయన మంచి అవగాహనతో ఏ ఒక్కరూ పక్కకూ పోకుండా లబ్ది కలిగించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఠంచనుగా తన పార్టీ ఆఫీసులో ప్రజలను కలవడం, అలాగే క్యాడర్ కి ఎల్లపుడూ అందుబాటులో ఉండడం ద్వారా వాసుపల్లి దూసుకుపోతున్నాడు అనే చెప్పాలి. హ్యాట్రిక్ విజయం కోసం చూస్తున్న వాసుపల్లి గణేష్ కుమార్ ని ఢీ కొట్టడం కష్టమేనని ఇతర పార్టీలు ఇప్పటికే ఒక అభిప్రాయానికి వచ్చేశాయి. అందుకే వైసీపీ తెలివిగా ఆయన్ని తమ వైపునకు తిప్పుకుంది. మరో వైపు చూస్తే విశాఖ సౌత్ తెలుగుదేశంలో వాసుపల్లి లేని లోటు గట్టిగా కనిపిస్తోంది. ఆయనను రీప్లేస్ చేసే లీడర్ లేక టీడీపీ అల్లాడిపోతోంది. పార్టీ ఇమేజ్ ఒక వైపు ఉంటే తన వ్యక్తిగత ప్రతిష్టను కూడా పెంచుకుని వాసుపల్లి గణేష్ కుమార్ భారీ మెజారిటీతో ముచ్చటగా మూడవసారి గెలిచేందుకు అపుడే సిద్ధపడుతున్నారని అంటున్నారు. ఏది ఏమైనా అటు క్యాడర్ ని ఇటు జనాలను గుర్తు పెట్టుకుని ముందుకు సాగడం అంటే గ్రేటే అని చెప్పాలి.

# సంచయిత నెక్స్ట్ స్టెప్ ఏంటీ

విజయనగరం, జూన్ 17, (న్యూస్ పల్స్) మొత్తానికి చిన్న వయసులోనే చిన్నాన్న పూసపాటి అశోక్ గజపతిరాజుకు చుక్కలు చూపించిన యువ మహిళా నేతగా సంచయిత గుర్తింపు తెచ్చుకున్నారు. కోర్టు తీర్పు దాకా అంటే ఏడాదిన్నర పాటు ఆమె మాన్సాస్ వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థకు చైర్ పర్సన్ గా పనిచేయడం అంటే గొప్ప విషయమే. అదే సమయంలో సంచయిత ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం సింహాచలం దేవస్థానం చైర్ పర్సన్ గా కూడా వ్యవహరించారు. ఇపుడు ఆ రెండు పదవులూ ఆమెకు లేకుండా పోయాయి. న్యాయ స్థానాలలో అప్పీలు వెళ్తామంటున్నా తిరిగి ఆ పదవులు సంచయితకు దక్కుతాయా అన్న ప్రశ్న అయితే ఉదయిస్తోంది. ఇదిలా ఉండగా గత సార్వత్రిక ఎన్నికలను ముందు సంచయిత ఢిల్లీలో బీజేపీ పెద్దల సమక్షంలో పార్టీలో చేరారు. ఆ తరువాత ఆమె బీజేపీలో పెద్దగా యాక్టివ్ గా లేరు కానీ, ఈ లోగా ఏపీలో వైసీపీ సర్కార్ అధికారంలోకి రావడంతో సంచయిత తనదైన రాజకీయం చూపించి మొత్తానికి తాను అనుకున్న పదవులల్లో కొన్నాళ్ళ పాటు అయినా కూర్చోగలిగారు. ఒక విధంగా సంచయిత ఒంటి చేత్తో చక్రం తిప్పారనే చెప్పాలి. ఈ నేపథ్యంలోనే ఆమె బీజేపీకి బాగా దూరమైయ్యారు. సంచయితను ఆ పదవిలో కూర్చోబెట్టిన వైసీపీ వైఖరిని విమర్శిస్తూ బీజేపీ నేతలు అప్పట్లో దారుణమైన విమర్శలు చేశారు. అలా సంచయిత కాషాయ కండువా కప్పుకున్నా ఆ పార్టీ మద్దతు దక్కలేదు. ఈ నేపథ్యంలో సంచయితకు ఉన్న ఒకే ఒక ఆప్షన్ ఏంటి అంటే వైసీపీ గూటికి చేరడమే అంటున్నారు. ఆమె వైసీపీలో చేరడం ద్వారా రాజకీయంగా ముందుకు సాగాలని భావిస్తున్నారట. ఆమెకు వైసీపీ మంచి ప్రోత్సాహం ఇచ్చినందువల్ల ఆ పార్టీ నుంచే తన భవిష్యత్తుని వెతుక్కోవాలని కూడా చూస్తున్నారని టాక్. ఇదే నేపథ్యంలో సంచయిత కనుక వైసీపీలో చేరితే తీసుకోవడానికి ఆ పార్టీ నేతలు సుముఖంగా ఉన్నారని అంటున్నారు. విజయనగరం జిల్లాలో



పూసపాటి రాజుల ప్రాబల్యం ఎక్కువ. అందువల్ల వారి కుటుంబం నుంచి సంచయితను ప్రాజెక్ట్ చేయడం ద్వారా అశోక్ కి ఆయన వారసురాలు అదితికి చెక్ పెట్టాలన్నది వైసీపీ ఆలొచనట. ఇక రాజకీయాలోకి ప్రత్యక్షంగా వచ్చి వైసీపీ తరఫున సంచయిత జనంలో తిరిగితే మాత్రం బాబాయ్ అశోక్ కి సవాల్ గానే ఉంటుంది అంటున్నారు. సంచయిత మాన్సాస్ కి మాజీ ప్రెసిడెంట్ గా ఒక హోదాను సంపాదించుకున్నారు. అలాగే ఎవరు కాదన్నా పూసపాటి వారసురాలిగానే ఆమె ముద్రపడ్డారు. దాంతో అటు తన వంశానికి ఉన్న పవర్ తో పాటు, ఇటు వైసీపీ పొలిటికల్ పవర్ తో బాబాయ్ మీద రాజకీయ సమరం చేయడానికే సంచయిత మొగ్గు చూపుతారు అంటున్నారు. మరి ఆమె విజయనగరం శాసనసభ సీటుని కనుక కోరుకుంటే ఇచ్చేందుకు వైసీపీ సిద్ధమేనా అన్నది కూడా చర్చగా ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# రైతు భరోసాల్లో...కనిపించని భరోసా

రైతులకు అవసరమైన వ్యవసాయ ఉత్పాదకాలను ఒకే చోట అందుబాటులో ఉంచేందుకంటూ ప్రభుత్వం ఊరూరా నెలకొల్పిన రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బికె)లో ఎరువుల ధరలు బహిరంగ మార్కెట్‌లో ప్రైవేటు డీలర్ల వద్ద కంటే ఎక్కువ పలుకుతున్నాయి. గరిష్ట చిల్లర ధర (ఎంఆర్‌పి) కంటే అధిక రేట్లను ఆర్‌బికెలలో వసూలు చేస్తున్నారు. కొన్ని ప్రైవేటు సంస్థల ఎరువుల విషయంలోనే ఈ విధంగా జరుగుతోందని, ఈ వ్యవహారం వెనుక ప్రభుత్వంలోని కొందరి ప్రమేయం ఉందని ఆరోపణలస్తున్నాయి. ప్రభుత్వ పరిధిలోని ఆర్‌బికెలలో ఎంఆర్‌పి కంటే అధిక ధరలకు ఎరువులను రైతులకు అమ్మడం విస్మయం కలిగిస్తోంది. కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (సిఐఎల్) కంపెనీకి చెందిన కాంప్లెక్స్ ఎరువును ఖరీఫ్ అవసరాల కోసం ఆర్‌బికెలలో రైతులకు అందుబాటులో ఉంచారు. యాభై కిలోల బస్తా ఎంఆర్‌పి రూ.1,725గా పేర్కొన్నారు. దానిలో కేంద్ర ప్రభుత్వం రూ.462.10 సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. కేంద్ర సబ్సిడీ పోగా డీలర్లు రూ.1,262.90కి రైతులకు అమ్మాలి. కానీ ఆర్‌బికెలలో రూ.1,376కు విక్రయిస్తున్నారు. ఆర్‌బికెలలోని డిస్‌ప్లే బోర్డులలో ఆ ధరను అధికారికంగా ప్రకటించారు. ఎంఆర్‌పి కంటే రైతుల నుండి రూ.113.90 అదనంగా గుంజుతున్నారు. కోరమండల్ కంపెనీ ఎరువులు అమ్మే ప్రైవేటు డీలర్లు, బస్తాపై కంపెనీ ముద్రించిన ఎంఆర్‌పి రూ.1,262.90కి విక్రయిస్తుండగా, ప్రభుత్వ ఆర్‌బికెలలో ఎంఆర్‌పి కంటే అధిక రేట్లు వసూలు చేయడం రైతుల్లో చర్చకు దారి తీసింది. కరోనా వేళ ధరలు తగ్గించాల్సింది పోయి ఎంఆర్‌పి కంటే ఎక్కువ వసూలు చేయడంపై అన్నదాతల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నడిపే ఆర్‌బికెలలో ప్రైవేటు డీలర్ల వద్ద కంటే తక్కువ ధర ఉండాల్సింది పోయి ఎక్కువ ధర వసూలు చేయడంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్‌లో దాదాపు 8 లక్షల టన్నుల అన్ని రకాల కాంప్లెక్స్ ఎరువులు కావాలని వ్యవసాయశాఖ అంచనా వేసింది. దానిలో సుమారు లక్ష టన్నులను ఆర్‌బికెలలో అమ్మించాలనుకుంది. ఆర్‌బికెలలో విక్రయించాలనుకున్న కాంప్లెక్స్ ఎరువుల్లో గణనీయమైన వాటా కోరమండల్‌దేనని సమాచారం. మన రాష్ట్రంలోని కాకినాడ వద్ద గల ఆ సంస్థ ప్లాంట్ నుండి ఎరువులు సరఫరా అవుతున్నాయి. చాలా ఆర్‌బికెలలో అన్ని కంపెనీల ఎరువులనూ కాకుండా కోరమండల్ ఎరువునే ఇప్పటి వరకు అమ్మకానికి పెట్టినట్లు ఆరోపణలస్తున్నాయి. రైతులు వేరే కంపెనీ ఎరువును ఎంచుకునే ఛాన్స్ లేకుండా వ్యూహాత్మకంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. కరోనా కర్ఫ్యూలో సరైన రవాణా సదుపాయాల్లేక తమ చెంతనున్న ఆర్‌బికెలను రైతులు ఆశ్రయిస్తున్నారు. అనివార్యంగా ఎంఆర్‌పి కంటే ఎక్కువైనా అక్కడి ఎరువులనే కొంటున్నారు. కాగా ఎంఆర్‌పి కంటే ఎక్కువకు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం, డీలర్‌షిప్‌లను రద్దు చేస్తాం అంటున్న ప్రభుత్వమే, తమ ఆర్‌బికెలలో ఎంఆర్‌పి కంటే ఎక్కువ వసూలు చేయడమేంటన్న ప్రశ్న సర్వత్రా వ్యక్తమవుతోంది.

## లారీ ఢీకొని ఇద్దరు మృతి

గుంటూరుజూన్ 17, (న్యూస్ పల్స్) పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణ పల్లి గ్రామం వద్ద గల హైవే రోడ్డు పై అతి ఘోరమైన రోడ్డు ప్రమాదం జరిగింది "వివరాలు లోకి వెళ్తే బ్రాహ్మణ పల్లి హైవే పై ఉన్న ఇండియన్ పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు ప్రక్కన ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనని ఆపుకొని ఉండగా వెనుక నుండి కంటైనర్ లారీ ఒక్కసారిగా ఇద్దరి వ్యక్తుల పైకి దూసుకు రావడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. తరువాత లారీ పక్కకు పడిపోయింది. ఈ ప్రమాదానికి కారణం లారీ డ్రైవర్ నిద్ర మత్తులో ఉన్నడని సంఘటన స్థలంలోని స్థానికులు చెబుతున్నారు.. మృతి చెందిన వారిలో ఒకరి పేరు నరసింహారావు (దుర్గి గ్రామం)అని తెలిసింది

# గవర్నర్ మార్పు సాధ్యమా

విజయవాడ, జూన్ 17, (న్యూస్ పల్స్)ఏపీలో పుంజుకోవాలని భావిస్తున్న బీజేపీ.. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో ఎక్కడా పుంజుకోలేదు. కానీ, వచ్చే ఎన్నికల నాటికి ప్రభుత్వంలోకి రావాలని మాత్రం కలలు కంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టేలా.. ప్రజా ఉద్యమాల బాటపట్టాలని నిర్ణయించుకుంది. అదే సమయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా .. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న గవర్నర్ తమకు అనుకూలంగా వ్యవహరించాలని కూడా బీజేపీ నేతలు కోరుతున్నారన్న ప్రచారం అయితే ఉంది. ప్రస్తుతం ఏపీ గవర్నర్‌గా ఉన్న విశ్వభూషణ్ హరిచందన్ మాత్రం ఈదిశగా ఇప్పటి వరకు అడుగులు వేయలేదు. నిజానికి జగన్ ప్రభుత్వాన్ని గవర్నర్ ఇరుకున పెట్టాలని బీజేపీ మాత్రమే కాదు.. ఈ పార్టీ నేతల కంటే.. కూడా టీడీపీ నేతలు ఎక్కువగా కోరుతున్నారు. ఇటీవల గవర్నర్ కోటాలో నలుగురు ఎమ్మెల్సీల నామినేషన్ విషయంలో సంబంధిత ఫైల్ కొన్ని రోజులు నిలిచిపోవడం.. హుటాహుటిన సీఎం జగన్ వెళ్లి గవర్నర్‌తో చర్చించడం.. తెలిసిందే. అయితే.. ఈ విషయంలో గవర్నర్ ఎక్కువగా పట్టుబట్టకుండా.. సీఎం జగన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో అమరావతి మార్పు విషయంలోనూ గవర్నర్ మౌనంగా ఉన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో గవర్నర్ ను మార్చాలనే డిమాండ్ బీజేపీ నేతల నుంచి వ్యక్తమవుతోంది. గతంలో పుదుచ్చేరి గవర్నర్ వ్యవహరించిన తీరులో.. ఏపీలోనూ గవర్నర్ యాక్టివ్‌గా ఉంటూ.. ప్రభుత్వాన్ని ఇరుకున పెడితే.. తప్ప.. తాము పుంజుకునే పరిస్థితి లేదని కొందరు సీనియర్లు.. కేంద్రం వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. అయితే.. ఇప్పటికిప్పుడు కాకుండా.. ఎన్నికలకు రెండేళ్ల ముందు నిర్ణయం తీసుకునే విషయం పరిశీలనలో ఉందని కూడా బీజేపీ నేతల మధ్య చర్చ సాగుతోంది. దీంతో గవర్నర్ మార్పు ఖాయమని కొందరు అంటుంటే.. జగన్‌కు, కేంద్రంలోని బీజేపీ పెద్దలకు వివాదాలు లేనందున ఈ మార్పు ఉండకపోవచ్చని మరికొందరు అంటున్నారు. ఇక ప్రస్తుతం జగన్ అవసరమే కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, ఎన్డీయేలకు ఎక్కువగా ఉండే పరిణామాలు ఉండడంతో ఏపీ బీజేపీ నేతల పాచికలు పారే అవకాశమే లేదు.

## మామతో రాయబేరాలు

కర్నూలు, జూన్ 17, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ నేత భూమా అఖిలప్రియ తిరిగి వైసీపీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారా? తెలుగుదేశం పార్టీలో ఇమడలేక పోతున్నారా? అంటే అవుననే అంటున్నారు. భూమా అఖిలప్రియ త్వరలోనే వైసీపీలో చేరతారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. అయితే వైసీపీ నుంచి తమకు టిక్కెట్లపై స్పష్టమైన హామీ వస్తేనే చేరాలని భూమా అఖిలప్రియ భావిస్తున్నారు. ఈమేరకు పార్టీ పెద్దలతో మంతనాలను కూడా ప్రారంభించినట్లు ప్రచారం జరుగుతోంది. నిజానికి భూమా అఖిలప్రియ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన వారే. 2014 ఎన్నికల్లో తల్లి మరణంతో జరిగిన ఉప ఎన్నికల్లో భూమా అఖిలప్రియ విజయం సాధించారు. అయితే తండ్రి భూమా నాగిరెడ్డితో పాటు ఆమె కూడా టీడీపీలోకి వెళ్లారు. మేనమామ ఎస్వీ మోహన్ రెడ్డి సయితం టీడీపీలోకి తమ వెంట వచ్చారు. అయితే భూమా నాగిరెడ్డి మరణం తర్వాత భూమా అఖిలప్రియ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారురాజకీయ ఇబ్బందులు మాత్రమే కాకుండా ఆర్థికపరమైన ఇబ్బందులు కూడా భూమా అఖిలప్రియ ను చుట్టుముట్టాయి. తెలుగుదేశం పార్టీకి భవిష?యత్ ఉంటుందన్న నమ్మకం లేదు. దీంతో భూమా అఖిలప్రియ వైసీపీలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. తమ కుటుంబానికి రాజకీయంగా పట్టున్న ఆళ్లగడ్డ మాత్రమే తమకు కావాలని భూమా అఖిలప్రియ కోరుతున్నారని తెలిసింది. నంద్యాల విషయంలో రాజీపడేందుకు కూడా ఆమె సిద్ధమయ్యారు. ఈ మేరకు భూమా అఖిలప్రియ మామ ఎస్వీ మోహన్ రెడ్డి ఈ మేరకు మంతనాలు జరుపుతున్నారని తెలుస్తోంది. ఎస్వీ మోహన్ రెడ్డి 2019 ఎన్నికలకు ముందే వైసీపీలోకి తిరిగి వచ్చారు. ఆయన ప్రస్తుతం పార్టీలో కంఫర్ట్ గానే ఉన్నారు. తన సోదరి పిల్లలు రాజకీయంగా ఇబ్బందులు పడుతుండటంతో వారిని వైసీపీలోకి తీసుకురావాలని ఎస్వీ మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారట. మొత్తం మీద భూమా అఖిలప్రియ షరతులకు వైసీపీ అంగీకరిస్తుందా? లేదా? అన్నది చూడాల్సి ఉంది.

## కరకట్ట విస్తరణకు నిధుల కొరత

గుంటూరు, జూన్ 17, (న్యూస్ పల్స్) రాజధాని అమరావతిని జాతీయ రహదారితో అనుసంధానం చేసే కరకట్ట విస్తరణ పనులు ఇప్పట్లో కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఇటీవల జరిగిన అమరావతి మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఎఎంఆర్‌డిఏ) సమావేశంలో కరకట్టను విస్తరించాలని నిర్ణయించారు. వెనువెంటనే శంకుస్థాపనకు తేదీ నిర్ణయించారు. అనంతరం కార్యక్రమాలన్నీ నిలిచిపోయాయి. దీనిపై సిఆర్‌డిఏ అధికారులను వివరణ కోరగా ప్రస్తుతం ఉన్న కరకట్టను ప్రకాశం బ్యారేజీ నుండి వెంకటపాలెం వరకూ ఉన్న సీడ్ యాక్సెస్ రోడ్డుకు అనుసంధానం చేసే వరకూ నాలుగు లైన్లుగా విస్తరించాలని అనుకున్నా.. స్థానిక రైతుల నుండి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని తెలిపారు. దీంతో పని కొంత ఆపాల్సి వచ్చిందని పేర్కొన్నారు. జాతీయ రహదారి విస్తరణ జరిగితే వెంకటపాలెం వద్ద కృష్ణానదిపై వంతెన వస్తుందని, కరకట్టను నాలుగులైన్లు చేయాల్సిన అవసరం లేదని అధికార పార్టీకి చెందిన పలువురు రైతులు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. అలాగే పూలింగు సమయంలో ఉండవల్లి, పెనుమాక ప్రాంతాలకు చెందిన రైతులను అప్పటి టిడిపి నాయకులు తీవ్ర ఇబ్బందుల పాల్జేశారని, అటువంటప్పుడు అక్కడి రైతుల కోసం తాము భూములు ఎందుకు ఇవ్వాలని రెండు గ్రామాల రైతులు అడ్డం తిరిగినట్లు తెలిసింది. కరకట్టను విస్తరించాలంటే రైతులకు చెందిన పట్టా భూమిని కొంత తీసుకోవాల్సి ఉంది. ప్రస్తుతం అక్కడ పట్టాభూమి ఎకరం విలువ నాలుగు కోట్ల వరకూ ఉంది. నాలుగులైన్లుగా విస్తరిస్తే కరకట్ట నుండి పొలాల్లోకి మార్గం ఉండదు. దీంతో భూముల విలువ తగ్గే అవకాశం ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని సమాచారం. అయితే ఒకరిద్దరు రైతులు కరకట్ట విస్తరణకు సిద్ధమని చెప్పినప్పటికీ ఎక్కువమంది రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. రోడ్డును నిర్మించే సమయంలో అక్కడ భూముల సహజస్థితి దెబ్బతినే అవకాశం ఉందంటున్నారు. దీనిపైనే రైతులూ అభ్యంతరాలు చెబుతుండటంతో విస్తరణపై అనుమానాలు నెలకొన్నాయి. దీనిపై ఒకటీ రెండు రోజుల్లో స్పష్టత రానుంది. కరకట్టను నాలుగులైన్లుగా విస్తరించేందుకు అవసరమైన నిధులు ఎఎంఆర్‌డిఏ వద్ద లేవు. కిలోమీటరుకు కనీసం రూ.22 కోట్ల వరకూ ఖర్చవ్వొచ్చని గతంలో అంచనా వేశారు. ఈ లెక్కన ఐదు కిలోమీటర్లకు రూ.100 కోట్లకుపైనే అవుతుంది. గ్రీనరీ, ఇతర సదుపాయాలకు మరో రూ.20 కోట్లకుపైనే ఖర్చవుతుందని ఇవన్నీటినీ దృష్టిలో పెట్టుకుని ఎఎంఆర్‌డిఏ అధికారులు కొంత వెనక్కు తగ్గినట్లు తెలిసింది. ఈ ఏడాది ఇప్పటికే కౌలు చెల్లించలేదని, దానికి కోసం కనీసం రూ.196 కోట్లు కావాల్సి ఉందని అధికారులు తెలిపారు.

# వికటిస్తున్న కార్పొరేషన్ పదవులు

గుంటూరు, జూన్ 17, (న్యూస్ పల్స్) రాజకీయాల్లో బాకీలు ఉంటే భారీ షాకులే ఇస్తాయని చంద్రబాబు 2019 ఓటమి ఉదంతం తెలియచేస్తోంది. ఇస్తానని చెప్పి ఇవ్వకపోతే జనాలు అసలు ఊరుకోరు. మాకూ టైమ్ వస్తుంది అంటూ కొపాన్ని దాచుకుని వడ్డీలతో సహా ఎన్నికల వేళ బయటకు తీస్తారు. ఇక జగన్ విషయం తీసుకుంటే మాట ఇస్తే తీరుస్తారు అని పేరు. అయితే కొన్ని విషయాల్లో జగన్ అనుకున్నది చేయలేకపోతున్నారు. దానికి కారణం ఆర్థికపరమైన వెసులుబాటు లేకపోవడమే. బీసీలను చంద్రబాబు కంటే ఎక్కువగా నెత్తిన పెట్టుకుంటాను అంటూ సరిగ్గా ఎనిమిది నెలల క్రితం జగన్ చేసిన కార్పొరేషన్ ప్రయోగం ఇపుడు వికటిస్తోందా అన్న డౌట్లు వస్తున్నాయట. విగ్రహం పుష్టి నైవేద్యం నాస్తి అన్నట్లుగా ఏపీలో బీసీ కార్పోరేషన్లు తయారయ్యాయి అన్న కామెంట్స్ ఉన్నాయి. ఏపీలో మొత్తం ఉన్న 139 కులాలను 56 కార్పోరేషన్లుగా చేసి వాటికి చైర్మన్లను, డైరెక్టర్లను పెద్ద ఎత్తున జగన్ నియమించారు. ఇవన్నీ కూడా రాష్ట్ర స్థాయి పదవులే. ఇక వాటికి విధి విధానాలు, హోదాలు వంటివి కూడా ఆ తరువాత ఏమీ ప్రకటించలేదు. అన్నింటికీ మించి నిధులు అసలు లేవు. గట్టిగా చెప్పాలంటే కాగితాల మీదనే ఇంకా కార్పోరేషన్లు ఉన్నాయని అంటున్నారు. బీసీ కార్పోరేషన్ల చైర్మన్లకు యాభై వేల రూపాయలు జీతం అని చెప్పారు. అలాగే డైరెక్టర్లకు పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. కానీ ఇప్పటిదాకా ఒక్క పైసా కూడా వారి ఖాతాల్లో జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తం చైర్మన్ సహా 12 మంది డైరెక్టర్లు ఒక కార్పొరేషన్ లో ఉంటారు. ఆ విధంగా చూస్తే 672 మంది వారే ఉంటారు. అదే విధంగా 56 మంది చైర్మన్లు ఉన్నారు. వీరందరికీ నెలకు గౌరవ వేతనాలు ఇవ్వాలంటే పెద్ద ఎత్తున బడ్జెట్ అవుతుంది. ఆర్థిక పరమైన కారణాలతోనే వీరికి వేతనాలు ఆపారా అన్నదే ప్రశ్నగా ఉందిట. వీరి పరిస్థితి ఉపుడు ఎలా ఉంది అంటే ఉన్నారు అంటే ఉన్నారు అన్నట్లు అంటున్నారు. వీరి కోసం ఒక ఆఫీస్ లేదు. అలాగే వీరంతా ఒక చోట సమావేశం కావాలంటే కూడా ఇబ్బందిగానే ఉందిట. మరో వైపు చూస్తే వీరి విధి విధానాలను ఇప్పటిదాకా ఖరారు చేయకపోవడం వల్ల తాము పేరుకు మాత్రమే పదవుల్లో ఉన్నామా అన్న బాధ అయితే ఉంది. ఇక్కడో విషయం చెప్పుకోవాలి. ప్రత్యేకించి కార్పోరేషన్లకు నిధులు కేటాయింపులు లేవు. ప్రభుత్వ పెద్ద ఎత్తున అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరి మాదిరిగానే ఈ కులాలకు దక్కుతాయి. మరి వాటిని పర్యవేక్షించి అర్హులకు వాటిని అంచించే పని కోసమా ఇంతటి హంగామా అన్న ప్రశ్న కూడా వినిపిస్తోంది. జరిగిందేదో జరిగిపోయింది ఇప్పటికైన వీరికి సమాదరించి తగిన విధంగా కార్పోరేషన్లను స్ట్రీమ్ లైన్ చేయకపోతే అసలుకే ఎసరు వచ్చేలా ఉందని వైసీపీలో చర్చ అయితే సాగుతోంది.

# టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణ లోపం

## - ఇష్టారాజ్యంగా ఆక్రమణలు.

## ప్రమాదాలకు నిలయాలు- ఆక్రమణలే

నెల్లూరు జూన్ 17, (న్యూస్ పల్స్) టౌన్ ప్లానింగ్ అధికారుల పర్యవేక్షణలో పాలనే నెల్లూరు నగర గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. ఆక్రమణదారులు ఇష్టారాజ్యంగా దొరికిన కాడికి దోచెయ్ అన్న విధంగా రోడ్డు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాలను చిన్న చిన్న వ్యాపారాలు పేరిట ఇష్టారాజ్యంగా ఆక్రమణలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీస్ ఎస్పీ బంగ్లా నుండి కొత్తూరు వరకు ఇరువైపుల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు ఇప్పటికే గురైనవి. ఇది ఇలా ఉండగా రోడ్డు విస్తరణలో భాగంగా నగరపాలక శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు పక్కన ఉన్న వందల సంవత్సరాల నాటి మహా వృక్షాలు సైతం తొలగించిన విషయం విధితమే. ఇదే అదనుగా భావించిన ఆక్రమణదారులు వారివారి పరపతిని ఉపయోగించి ఆయా ప్రాంతాలలో ఆక్రమణకు తెరలేపారు. ముఖ్యంగా పొదలకూరు రోడ్డు పద్మావతి సెంటర్ ప్రాంతంలో ఏకంగా ప్లాస్టిక్ పట్టాలతో హద్దులు ఏర్పరచుకొని వ్యాపారాలు చేస్తున్న సందర్భాలు దర్శనమిస్తున్నాయి. అదేవిధంగా ఈఎస్ఐ హాస్పిటల్ ఆనుకొని నిన్న మొన్నటి వరకు చెత్త పోసుకునే స్థలాన్ని ఆక్రమించుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. ఇదేవిధంగా పొదలకూరు రోడ్డు ప్రాంతంలో ఉన్న జడ్పీ హైస్కూల్ కి ఎదురుగా కూడా పూర్తిస్థాయిలో ఆక్రమణలో జరుగుతున్నాయి. ఇది ఇలా ఉండగా అదే ప్రాంతంలో నగరపాలక శాఖ స్థలములో డంపింగ్ యార్డు తలపిస్తూ గుట్టలుగుట్టలుగా వ్యర్థాలను స్టాక్ చేసి ఉన్నారు. స్థానిక రామకోటి నగర్ ప్రాంతంలో ఉన్న కరెంట్ ఆఫీస్ ఆనుకొని వందలకొలది వ్యాపారాలు వెలసి ఉన్నాయి. ఇదే స్థలాన్ని గతంలో ఆక్రమణకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో నగరపాలక శాఖవారు మొక్కలను నాటారు. అవి కాస్త పెరిగి పెద్దవైన ఆ సమయంలో ఆ చెట్లను సైతం తొలుత తెగనరికి, అదే ప్రాంతంలో రాత్రికి రాత్రే బ్యాంకులు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు సాగిస్తున్న సందర్భాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంకనూ ఇంకొంతమంది షెడ్లు నిర్మించుకునేందుకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తున్నాయి. ఈ విధంగా పాలక శాఖకు సంబంధించిన స్థలాలు ఆక్రమణకు గురవుతున్న ప్రాంతాలలో వాహనాల రద్దీ కారణంగా అనేక సందర్భాలలో ప్రమాదాలు జరిగిన పరిస్థితులు ఉన్నాయని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యవేక్షణ నిర్వహించి ఆక్రమణ స్థలాల పై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వినిపిస్తున్నారు.

# సీలేరు ప్లాంట్ లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా చింతూరు మండలం మోతుగూడెం మరియు సీలేరులో ఉన్న జలవిద్యుత్ కేంద్రాలలో విద్యుత్తుఉత్పత్తి ప్రారంభం అయింది. వివరాల కోసం ఛీప్ ఇంజనీర్ రాంబాబు గారిని వివరణ కోరగా,పోలవరం కాపర్ డ్యామ్ పనులు జరుగుతున్నందున నీటి విడుదల నిలిపివేయాలని,,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీలేరు పరిధిలోని జలవిద్యుత్ కేంధ్రాలలో విద్యుత్ఉత్పత్తి నిలిపివేశామని,అలాగే మాచ్ ఖండ్,సీలేరు డొంకరాయి,మరియు పొల్లూరులో 845 మెగావాట్ల విద్యుత్తుఉత్పత్తి జరుగుతోందని,విద్యుత్ అనంతరం విడుదలైన నీరు పోలవరం మీదుగా గోదావరికి చేరుతుందని,అక్కడ కాపర్ డ్యామ్ పనులు కొరకు ముందు జాగ్రత్తగా నీటి విడుదల నిలిపివేశామని,మొదటి పదిరోజులలో పనులు జరుగుతాయని భావించాం,పనులలో జాప్యం వలన నీటి విడుదలకు గ్రీన్ సిగ్నల్ రాలేదు,ఈలోగా వర్షాకాలం రావడం వలన జలాశయాలలో నీటి నిల్వలు చేరే అవకాశం ఉంటుందని తెలియజేయగా వారి సూచనల మేరకు 35 రోజుల తర్వాత విద్యుత్ఉత్పత్తి ప్రారంభించామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.ఇ.బాలకృష్ణ గారు,డి.ఇ.టి,మరియు యస్.ఇ.కూడా పాల్గొన్నారు.

# కొడుకు, కూతురు మధ్య విజయమ్మ



విజయవాడ, జూన్ 17, (న్యూస్ పల్స్)వైఎస్ రాజశేఖర్ రెడ్డి సతీమణి విజయమ్మకు రాజకీయాలంటే అసలు పడదు. భర్త రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆమె సాధారణ గృహిణి గానే ఉండటానికి ఇష్టపడ్డారు. వైఎస్ఆర్ మరణం తర్వాత ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా విశాఖపట్నంలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఆమె ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అయితే తన కుమారుడు జగన్ పెట్టిన పార్టీకి మద్దతుగా ఎన్నికల సమయంలో మాత్రం విజయమ్మ ప్రచారాన్ని నిర్వహిస్తారు. విజయమ్మ ఇప్పుడు కొడుకు, కూతురు మధ్య నలిగిపోతున్నారు. కొడుకు జగన్ ఏపీకి ముఖ్యమంత్రి అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో పార్టీని నిలబెట్టారు. భవిష్యత్ లోనూ ఏపీ నుంచే జగన్ రాజకీయాలు చేస్తారు. అయితే ఇదే సమయంలో కూతురు వైఎస్ షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టారు. షర్మిల పార్టీ పెట్టడం జగన్ కు ఇష్టం లేదు. అయినా విజయమ్మ మాత్రం కూతరు షర్మిలకు అండగా నిలబడాల్సి వచ్చింది. తెలంగాణలో వైఎస్సార్ తెలంగాణ పార్టీని షర్మిల పెట్టారు. పార్టీ పేరుపై వైసీపీ గౌరవాధ్యక్షురాలు విజయమ్మ ఎన్నికల కమిషన్ కు లేఖ రాశారు. వైఎస్సార్ టీపీ పేరుపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని విజయమ్మ ఎన్నికల కమిషన్ కు లేఖ రాశారు. దీంతో కొత్త పార్టీగా వైఎస్సార్ టీపీ తెలంగాణలో ఆవిర్భవించింది. అయితే దీనిపై జగన్ అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. ఒకే పేరుతో పార్టీని అక్కడ పెట్టడమేంటని ఆయన ప్రశ్నించినట్లు చెబుతున్నారు. ఈ విషయాన్ని విజయమ్మనే ప్రశ్నించడంతో ఆమె అవాక్కయ్యారని చెబుతున్నారు. ఇటు వైఎస్ షర్మిలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో జగన్ కు ఆగ్రహం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణలో పార్టీ పెట్టడంపై జగన్ ఎప్పటి నుంచో అభ్యంతరం తెలుపుతున్నా, విజయమ్మ మాత్రం కుమార్తె కోసం ఆమె వెంట నడవాల్సి వస్తుంది. ఇద్దరి మధ్య విజయమ్మ నలిగిపోతున్నారన్న చర్చ పార్టీలో నడుస్తుంది.

# కొణిదెల టిడిపి సర్పంచి వైసిపి గూటికి..



నందికొట్కూరు జూన్ 17, (న్యూస్ పల్స్)నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సర్పంచి కొంగర నవీన్ వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. గురువారం నందికొట్కూరు ఎమ్మెల్యే తోగురు ఆర్థర్ సమక్షంలో వైసీపీ కండువా కప్పుకున్నారు. గ్రామానికి చెందిన 200 మంది తెలుగుదేశం కార్యకర్తలకు వైసీపీ కండువా కప్పి వైసీపీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచి కొంగర నవీన్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నచ్చి , గ్రామాభివృద్ధికి కోసం వైసిపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవ రత్నాలు, వైఎస్సార్ చేయూత, అమ్మవడి, రైతు బరో సా, విద్యా దీవెన , వైఎస్ఆర్ ఆసరా వంటి పథకాలు ప్రజలకు అందించడం, గ్రామాభివృద్ధికి పాటు పడడమే లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్థర్ మాట్లడుతూప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం జగన్ నేరవేరుస్తున్నారని తెలిపారు. పదవీ స్వీకారం చేసినప్పటి నుంచి సీఎం జగన్ ప్రతిక్షణం పేదల బాగోగుల కోసం అహర్నిశలూ శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో రాజన్న పాలన కొనసాగుతోందని సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్ ముందుకెళ్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో మహిళలకు సీఎం జగన్ పెద్దపీట వేశారని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. 30 లక్షల మంది

## ఎమ్మెల్యే ఆర్థర్ సమక్షంలో 200 మంది టిడిపి కార్యకర్త లు చేరిక...

పేదలకు ఇళ్లపట్టాలు ఇచ్చిన ఘనత సీఎం జగన్ దే అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా అభివృద్ధి, సంక్షేమం అమలు చేస్తున్నామని.. అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ ఫలాలు అందించామని పేర్కొన్నారు. 20 ఏళ్లల్లో సాధించలేని అభివృద్ధిని రెండేళ్లలోనే సీఎం జగన్ చేసి చూపారన్నారు. మహా నేత వైఎస్ఆర్ అభివృద్ధి బాటలో సీఎం జగన్ నడిచారన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సంక్షేమాన్ని అందించామని"ఎమ్మెల్యే ఆర్థర్ పేర్కొన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ దేశానికే ఆదర్శమైందని.. రాజ్యాంగ నిర్మాతలు కలలు గన్న గ్రామ స్వరాజ్యం సీఎం జగన్ సాకారం చేశారని తెలిపారు. నిజాయతీ, నిబద్ధతతో కూడిన వ్యవస్థను సీఎం జగన్ తన పాలనలో తెచ్చారని ఆయన పేర్కొన్నారు. రెండేళ్ల సీఎం జగన్ పాలనలో రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. రైతు భరోసాతో రైతులను ప్రభుత్వం ఆదుకుంది. ఏ సంక్షేమ పథకం ఎప్పుడు అమలవుతుందో.. ఎప్పటికప్పుడు సీఎం జగన్ క్యాలెండర్ విడుదల చేస్తున్నారు. విద్యావ్యవస్థలో సమూల మార్పు తెచ్చి నాడు-నేడు అమలు చేస్తున్నాం. ప్రభుత్వ స్కూళ్లను కార్పొరేట్ స్థాయికి తెచ్చి విద్య అందిస్తున్నాం. రాష్ట్ర ప్రజలను మొత్తం తన కుటుంబంగా సీఎం జగన్ భావిస్తున్నారు. విద్య, వైద్యం అత్యంత ప్రాధాన్యత అంశాలుగా ప్రభుత్వం భావిస్తోంది. అప్పుల భారం పడకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు సీఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు చెరుకుచర్ల రఘు రామయ్య,సింగిల్ విండో అధ్యక్షుడు బాలస్వామి, ఉప సర్పంచి భాస్కర్ రెడ్డి ,మున్సిపల్ కౌన్సిలర్ లు ధర్మరెడ్డి, వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, మాణిక్య రాజు, సాలే బాలన్న, రంగ స్వామి , వైసీపీ మహిళా విభాగం కార్యదర్శి వనజ , మండల నాయకులు,శాతనకోట వెంకటేశ్వర్లు ,జగన్ రఫీ,దేశెట్టి , అయ్యన్న, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పార్టీ రద్దు కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్

కర్నూలు జూన్ 17 ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ని రద్దు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చే స్తున్నట్లు అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మహబూబ్ బాషా, ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ తెలిపారు. ఇటీవల ఢిల్లీ హై కోర్టు తమ పిటిషన్ పై ఇచ్చిన తీర్పుపై తాము సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయనున్నట్లు వారు వెల్లడించారు. ఈ మేరకు గురువారం కర్నూల్ లో వారుఒక ప్రకటన విడుదల చేశారు. జగన్ పార్టీ రద్దు చేయాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టు లో వేసిన తమ పిటిషన్ చిఖ 4124 /2020 పై ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తాము సుప్రీంకోర్టులో ఎస్ ఎల్ పి దాఖలు చేస్తున్నా మన్నారు. సుప్రీం కోర్టు న్యాయవాది నాసిర్ సహాయంతో అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, స్వయాన న్యాయవాది అయిన షేక్ మహబూబ్ బాషా ఈ కేసులో ఇన్ పర్స న్ గా వాదిస్తారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో నిజమైన వైయస్సార్ అభిమానుల పార్టీ అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని వారు మరోమారు స్పష్టం చేశారు . ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని పార్టీ ఎన్నటికీ యువజన శ్రామిక రైతు

## అది ఎన్నటికీ యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ యే... నిజమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాదే: అన్న వైఎస్సార్ సీపీ అధినేత లు మహబూబ్ బాషా, అబ్దుల్ సత్తార్

కాంగ్రెస్ పార్టీ మాత్రమేఅని , ఎప్పటి కీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాలేదని వారు ఎద్దేవా చేశారు. తెలుగు రాష్ట్రాల్లో వైఎస్సార్ అభిమానులు, అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా శ్రేణులతో కలిసి త్వరలోనే తమ పార్టీ కార్యాచరణ ప్రణాళికను వెల్లడిస్తామని వారు తెలిపారు. తెలంగాణలో వైఎస్ షర్మిల ఏర్పాటుచే స్తున్న పార్టీ కి కూడా కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి అనుమతి ఇవ్వలేదని, వైఎస్ఆర్ అనే పదం వాడకుండా చూడాలని ఇప్పటికే తాము కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని వారు తెలిపారు. రెండుతెలుగు రాష్ట్రాల్లో ని నిజమైన వైఎస్ఆర్ అభిమానులు, రాజన్న రాజ్యం కాంక్షించే వ్యక్తులు అన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి పార్టీ అభివృద్ధికి రాజశేఖర్రెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్సెస్ ని రెగ్యులర్ చేయాలి

## కోవిడ్ విధుల్లో మరణించిన వారికి న్యాయం చేయాలి

కాకినాడ, కాంట్రాక్టు స్టాఫ్ నర్సెస్ (నర్సింగ్ ఆఫీసర్లు) కోవిడ్ విధులలో మరణించిన కాంట్రాక్టు ఉద్యోగులకు 50 లక్షల బీమా కల్పించాలని, రెగ్యులర్ చేయాలని, అందరికి 34 వేలు వేతనం, 35 క్యాజువల్ లీవులు అమలు చేయాలని, కోవిడ్ సోకిన వారికి 21 లీవులు అమలు, కోవిడ్ విధులలో వారియర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, వివిధ విభాగలలోని వారికి వేతన బకాయిల చెల్లింపు తదితర సమస్యల పరిస్కారం కోరుతూ 3 వ రోజు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ ఉఉఊ వద్ద కూడా నిరసనలను తెలిపారు. ఈ నెల కాలంలో మరణించిన 16 మంది కాంట్రాక్టు నర్సులు, మరియు ఇతర 60 మంది రెగ్యులర్, కాంట్రాక్టఉద్యోగులకు నివాళులు తెలిపారు. అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. సమస్యలు పరిష్కరించక పోతే జూన్ 28 న సమ్మె నిర్వహిస్తామని నినదించారు. కార్యక్రమం లో కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ స్టాఫ్ నర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి భవాని,కే.ఫిలిప్, అనురాధ ,వెంకటలక్ష్మి, దుర్గమ్మ , ఎస్ బేబీ, రమాదేవి, అమ్మాజీ, కన్నమ్మ ,మాధవి, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# సారా బట్టి పై పోలీసులు దాడి. ముగ్గురు వ్యక్తులు అరెస్ట్

## పది లీటర్ల సారా స్వాధీనం. పన్నెండు వందల లీటర్ల బెల్లపు ధ్వంసం.

రాజమండ్రి జూన్ 17, (న్యూస్ పల్స్)తూర్పుగోదావరి జిల్లా గండేపల్లి మండలంలోని గండేపల్లి గ్రామంలో పోలవరం కాలువ, పుష్కర కాలువ మధ్యలో రహస్యంగా పంటపొలలో అక్రమగా సారా తయారు చేస్తున్నట్లు గండేపల్లి ఎస్ఐ శోభన్ కుమార్ కు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో ఉదయం ఆసరా బట్టి పై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ సారా తయారు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని,1200 లీటర్ల బెల్ల ఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ శోభన్ కుమార్ తెలిపారు. ఘటన లో కుడుపూడి వెంకటరావు, కాకి వెంకటరమణ, దుబ్బాకుల కామేశ్వరరావు అనే ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి పై కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టులో హాజరు పరచడం జరిగిందని, వారికి 14 రోజుల పాటు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గ్రామాలలో అక్రమ సారా తయారీకి పాల్పడిన, సారా అమ్మకాలు జరుపుతున్న కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని గండేపల్లి ఎస్సై శోభన్ కుమార్ హెచ్చరించారు.

# రేషన్ బియ్యం స్వాధీనం

నూజివీడు జూన్ 17, (న్యూస్ పల్స్)రేషన్ బియ్యం అక్రమ రవాణాను అధికారులు అడ్డుకున్నారు. ఏలూరు సోమవరప్పాడు, కృష్ణా జిల్లా నూజివీడు ప్రాంతాలకు సంబంధించిన సజ్జల చక్రధరరావు పై విజిలెన్స్ అధికారులు కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా 25 టన్నుల పీడీఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. రెండు లారీల్లో 25 టన్నుల బియ్యాన్ని గుర్తించిన అధికారులు లారీ డ్రైవర్ను ప్రశ్నించారు. విచారణలో ఏలూరు, నూజివీడు కు సంబంధించిన ఒకే వ్యక్తి సజ్జల చక్రధరరావు ను గుర్తించారు. సరుకు అంతా కృష్ణా జిల్లా నూజివీడు నుండి మండపేటకు కు వెళ్తున్నట్లు గుర్తించారు. గురువారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో పక్కా సమాచారంతో రంగంలోకి విజిలెన్స్ అధికారులు, డీటీ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. నిందితుడు చక్రధరరావు వ్యాపారం ప్రతి రోజు మూడు లారీలు అక్రమ రవాణ నడుపుతున్నట్లు అధికారులు అంటున్నారు.

# కరోనా మృతుల సంఖ్యను దాచిపెట్టిన ప్రభుత్వం

విజయవాడ జూన్ 17, (న్యూస్ పల్స్)ఈ రోజు కరోనా నిబంధనలు పాటిస్తూ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే కరోనా కష్టకాలంలో పేదవాళ్ళు పడుతున్న కష్టాలు మీద జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సాయం 10వేలు ప్రకటించాలని తేదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. చంద్రన్న బీమా ఇవ్వరంట. గత ప్రభుత్వం లో చేసిన మంచి పనులు, సంక్షేమం గండికొట్టే పరిస్థితికి వచ్చింది ఈ ప్రభుత్వం. ఆక్సిజన్ కొరత తో రాష్ట్రంలో చాలా మంది చనిపోయారు. కేంద్ర సంస్థ ప్రకటించిన మరణాలు లక్షకు పైగా ఉన్నాయి. రాష్ట్రంలో మరణాలు దాచిపెట్టింది ఈ ప్రభుత్వం. అందుకే మిసిడ్ కాల్ ప్రయత్నం చేసింది తెలుగుదేశం పార్టీ. కరోనా కుటుంబాలకు సాయం చేయాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు. ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురు చనిపోయారు హృదయ విధారకంగా సంఘటనలు కనిపిస్తున్నాయి. ఎంత దౌర్భాగ్యం అంటే కరోనా మందు కూడా బ్లాక్ లో అమ్ముకుంటున్నారు ఈ వైసీపీ నాయకులు. న్యాయస్థానాలు చెప్పిన కూడా ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. పక్క రాష్ట్రంలో చేప మందు బాధ్యత తీసుకొని చేస్తుంది. కానీ మన రాష్ట్రంలో ఆనందయ్య మందు ఇవ్వడానికి ఆడ్డంకులు. ఆనందయ్య ముందుకు మీ బొమ్మల సిగ్గు పడాలి. వ్యాక్సిన్ డోస్ తగ్గించి చేస్తున్నారు. ఎన్ని లక్షల డోసులు వృధా అయ్యాయి చెప్పే స్థితిలో ప్రభుత్వం లేదు. చంద్రబాబు పెట్టిన జినోమ్ వ్యాలీ లో పక్క రాష్ట్రం వాళ్ళు కోట్ల డోసులకు అర్డర్లు పెట్టుకున్నారు. ఈ దున్నపోతు ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర పోయింది. గ్రామాల్లో వ్యాక్సినేషన్ వేయించకుండా పూర్తిగా నిర్లక్ష్యం చేసాడు ఈ ముఖ్యమంత్రి. మొదటి దశ కరోనాలో బ్లీచింగ్ చల్లమన్నారు .. పెరాసిట్మల్ వేసుకోమన్నారు. చాలా మంది ప్రాణాలు పోయాయి. రెండో దశ కైనా ఏవైనా జాగ్రత్తలు తీసుకున్నారా ? చంద్రబాబు ఇలా జరిగి ఉండేది కాదు అని సామాన్యుడు మాట్లాడుతున్నాడు. ఇది గ్రామాల్లో ప్రజలు చెప్పుకుంటున్నారని అయన అన్నారు.

# పెంచిన పన్నులు రద్దు చేయాలని బీజేపీ ధర్నా

నూజివీడు జూన్ 17, (న్యూస్ పల్స్)నూజివీడు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పనులు రద్దు చేయాలంటూ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా జరిగింది. ఒక పక్క కరోనా ఇంకో పక్క వైసిపి ప్రభుత్వ అసంబద్ధ నిర్ణయాలని వారు విమర్శించారు. నేను ఉన్నాను నేను విన్నాను ఉచితాలు ఇచ్చాను పన్నులు పెంచారని విమర్శించారు. ఓటు బ్యాంక్ కోసం ఊచితాలు ఇవ్వడం కరెన్సీ నోట్లు కోసం పన్నులు పెంచడం అంటూ ఫ్లెక్సీలతో బిజెపి నేతలు నినాదాలు చేసారు. తక్షణం పెంచిన పన్నులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నూజివీడు బీజేపీ ఇంచార్జ్ నూతక్కి వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నక్కా.శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంకొల్లు వేణు,మరియు పట్టణ బిజెపి నాయకులు దోర్రై, వసుంధరా దేవి తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి మృతి?ఆసుపత్రి సిబ్బందిపై బంధువుల దాడి

మైలవరం జూన్ 17, (న్యూస్ పల్స్)స్థానిక మహదేవ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందడంతో డాక్టర్ల నిర్లక్ష్యం అంటూ ఆసుపత్రి వద్ద బాధిత కుటుంబికులు సిబ్బందిపై తిరగడ్డారు. మైలవరం మండలం లోని మొర్సుమల్లి తండాకు చెందిన ఇద్దరు చిన్నారులకు తేలు కుట్టడంతో వారిని స్థానిక మహాదేవ్ ఆసుపత్రికి ఉదయం 9 గంటల 30 నిమిషాలకు వారి తల్లిదండ్రులు తీసుకు వచ్చారు. అందులో ఒక చిన్నారి పరిస్థితి మెరుగు పడగా , బంకాడోతూ లక్కీ (5) అనే చిన్న బాలుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. చాలా సేపటివరకు తమకు చెప్పలేదంటూ బంధువులు ఆరోపిస్తున్నారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లనే తమ బిడ్డ ప్రాణాలు కోల్పోయాడని తల్లిదండ్రులు, బంధువుల ఆవేశం కట్టలు తెంచుకుని సిబ్బంది పై తిరగబడ్డారు.

# జంట హత్యలతో భగ్గుమన్న ఫ్యాక్షన్

కర్నూలు కర్నూలు జిల్లాలో ఫ్యాక్షన్ మరోసారి పడగ విప్పింది. గడివేముల మండలం పెసరవాయి గ్రామంలో టీడీపీ నాయకుల జంట హత్యలు రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. గురువారం ఉదయం పెసరవాయి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వొడ్డు ప్రతాప రెడ్డి, వొడ్డు నాగేశ్వర రెడ్డి శ్మశాన వాటికకు వెళ్తుండగా వాహనంలో వచ్చిన దుండగులు క్షణాల్లో వేటకొడవళ్లతో వచ్చి దారుణంగా హత్య చేశారు. మూడు రోజుల క్రితం వొడ్డు ప్రతాప్ రెడ్డి తమ్ముడు వొడ్డు మోహన్ రెడ్డి చనిపోయాడు. దిన కార్యక్రమాలకు వెళ్తున్న అన్నదమ్ములపై దాడి చేసి హత్య చేశారు. దాడిలో మరో ముగ్గురికి గాయాలైనట్లు సమాచారం. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

# ఏనుగుల వలన పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం,

## క్రాప్ ఇన్సూరెన్స్ చెల్లింపు కు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయండి... జిల్లా కలెక్టర్

చిత్తూరు, ,జూన్ 17 చిత్తూరు జిల్లాలోని కౌండిన్య వైల్డ్ లైఫ్ విభాగం ఉన్న పలమనేరు, కుప్పం, చిత్తూరు ప్రాంతాలలో బారీగా ఏనుగులు సంచరిస్తున్నాయని, ఏనుగులను సంరక్షించి ప్రజలను కాపాడేందుకు స్వల్ప వ్యవధిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తే ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ పేర్కొన్నారు.. గురువారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు అటవీ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశమై జిల్లాలో ఏనుగుల మరణాలు మరియు రైతులకు జరిగిన నష్టం పై సమీక్షించారు. ఈ సంధర్భంగా వెస్ట్ డి.ఎఫ్.ఓ రవి శంకర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో పడమటి ప్రాంతలైన పలమనేరు,పుంగనూరు, కుప్పం, చిత్తూరు అటవీ ప్రాంతాలను కలుపుకుంటూ సుమారు ఆరు వేల హెక్టార్ లలో కౌండిన్య ఎలీఫేంట్ జోన్ ఉందని ఈ ప్రాంతంలో 2012 లో ఎనిమిది ఏనుగులు సంచరించేవని, ప్రస్తుతం 70 నుంచి 90 ఏనుగులు ఉన్నాయని, 2013 నుండి ఇప్పటి వరకు 9 ఏనుగులు వివిధ కారణాలతో మరణించడం జరిగిందని, ఏనుగుల దాడులలో 10 మంది వ్యక్తులు మరణించారని, 37 ఆవులు మరణించగా, 9 మంది మనుషులను గాయ పడ్డారని తెలిపారు . పలమనేరు ప్రాంతంలో 4,610 హెక్టార్లకు గాను 3,426.8 హెక్టర్లు ఫెన్సింగ్ వేయడం జరిగిందని, మిగతా ప్రాంతంలో ఫెన్సింగ్ లేక పోవడం వల్ల ఈ ప్రాంతాలలో ఏనుగులు ఎక్కువగా సంచరించడం జరుగుతున్నదని తెలిపారు. ఇటీవల కాలంలో గ్రూపులుగా ఉన్న ఏనుగులు విడిపోవడం వల్ల అవి భయంకరంగా మారి స్వభావం మార్చుకొని దాడులకు పాల్పడుతున్నాయన్నారు. అటవీ ప్రాంతనీలో అనేక చెరువులు మరియు మేతగా కొన్ని రకాల వృక్షాలు ఉన్నాయని, అయితే అప్పుడప్పుడు అటవీ ప్రాంతం సమీపంలో గల చెరుకు, వరి, అరటి, మామిడి, బీన్స్ వంటి పంటల రుచులు చూడడం వల్ల ఎక్కువగా పంటల పై దాడులు చేస్తూ అడ్డం వచ్చినప్పుడు వ్యక్తుల పై దాడులకు పాల్పడుతున్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలో ఫెన్సింగ్ మరియు కందకాలు తవ్వడం జరిగిందని అయితే ఫెన్సింగ్ గ్యాప్ ఉన్న చోట బయటకు వస్తున్నాయని అదే విధంగా కందకాలలో కొన్ని చోట్ల రాళ్ళు రావడం వల్ల ఆపివేయడం జరిగిందని అటువంటి ప్రదేశాలలో జనావాసాల వైపు దూసుకొస్తున్నాయన్నారు. ఇటీ వల కరోనా పరిస్థితుల వల్ల జాతీయ రహదారుల పైన ట్రాఫిక్ లేక పోవడంతో రోడ్ల పైకి కూడా వస్తున్నాయన్నారు. ఈస్ట్ డి.ఎఫ్.ఓ నరేంధిర న్ మాట్లాడుతూ కౌండిన్య ఎలిఫాంట్ జోన్ లో తిరుమల కొండలు ఉన్న శ్రీ వేంకటేశ్వర అభయా అరణ్యం, శేషాచల కొండలు కలసి ఉండడం వల్ల ఈ ప్రాంతంలో జాతీయ రహదార్లు ఉ ండడం వల్ల తరచూ రోడ్ల పైకి వస్తున్నాయని, ఈ ప్రాంతంలో సంచరిస్తూ మంచి ఆహారం దొరుకుతుండడనీ వల్ల వ్యవసాయ పొలాల పైన దాడులు చేస్తున్నాయన్నారు. తమిళనాడు, కర్ణాటక, కేరళలో ఏనుగులు ఎక్కువగా ఉండడం మన అటవీ ప్రాంతాలు ఈ ప్రాంతాలతో కలిసి ఉండడం వల్ల అక్కడ్నుంచి మన ప్రాంతంలోకి ప్రవేశిస్తున్నాయని తెలిపారు. ఏనుగులు నుండి తమ పంటలను కాపాడుకోవాలని రైతులు భావించడం వల్ల ఏనుగుల పై దాడులకు వెళ్తున్నారని పలితంగా మరణిస్తున్నారని, వీరికి నష్ట పరిహారం ఎప్పటికప్పుడు చెల్లిస్తూ న్నామన్నారు. అయితే రైతులు నష్ట పరిహారం సరిపోదని తెలుపుతున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఏనుగులు సంచరించే ప్రాంతాలలో ఎటువంటి చర్యలు చేపట్టాలనే దానికి సంబందించి నివేధిక తయారు చేయాలని, అదే విధంగా వ్యవసాయ పంటలను కోల్పోతున్న రైతులకు నష్ట పరిహారం గురించి, ఫెన్సింగ్, కాంద కాలతో పాటు శాశ్వతమైన చర్యలకు ప్రభుత్వానికి నివేదిక పంపేందుకు వ్యవసాయ అనుబంధ శాఖాధికారుల తో సమావేశమై ఒక వారం లోపు ప్రణాళికలు సిద్దం చేయాలని ,వాటిని పరిశీలించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. అదే విధంగా జాతీయ ఉపాధి హామీ కింద అటవీ శాఖ సమన్వయం తో పనులు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఫారెస్ట్ అధికారి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ పన్ను రద్దు చేయాలి

## దర్శి లో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

దర్శి ( విభారె) ప్రకాశం జిల్లా దరిశి నగర పంచాయతి పరిధిలో చెత్త పై యూజర్ చార్జీల ప్రతిపాదనలను విరిమించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆస్తీ,డ్రైనేజీ, పన్నుల పెంపుదలకు ఇచ్చిన జి వో 196,197,198 జి.ఓ లను రద్దు చేయాలని పౌర సమాఖ్య దరిశి పట్టణ కమిటీ అధ్వర్యంలో నగర పంచాయితీ ఆఫీసు వద్ద ఆందోళన చేసి కమిషనర్ ఆవల సుధాకర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.సిపియం నాయకులు తాండవ రంగారావు , మాట్లాడుతూ కేంద్ర బిజెపి షరతులకు రాష్ట్ర వైసిపి ప్రభుత్వం లొంగి నగర ప్రజలపై పన్నుల భారాలు వేయడం అన్యాయం అని దరిశి నగర పంచాయితీ పరిదిలో ఉన్న ప్రతి ఇంటికి సంవత్సరానికి 720 రూపాయలు చెత్త పన్ను వేయడానికి అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ప్రభుత్వం ఇప్పటికే ఇంటి పన్నులను భారీగా పెంచిందని తెలిపారు. నగరాలు, మున్సిపాలిటీ లు ,నగర పంచాయతి లలో ప్రజలకు చేసే ప్రతి సేవకు పన్నులు వసూలు చేసి ,ఆ డబ్బులతోనే అభివృద్ధి పనులు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్ణ యించిందని దానిని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని,అందులోనే చెత్త పన్ను పై యూజర్ చార్జీలను వసూలు చేయాలని నిర్ణయించారని, దాని కోసమే గత అసెంబ్లీ సమావేశాలలో చట్టాలను చేశారని తెలిపారు.రైతు సంఘం కార్యదర్శి సందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కరోనా తో పూట గడవడమే కష్టం గా ఉంటే , ప్రజలను ఆదుకోవలసిన ప్రభుత్వాలు భారాలు వేయడాన్ని వ్యతిరేకించాలని ,చెత్త పన్ను కట్టకుండా వ్యతిరేకంగా పోరాడాలని మేం ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు.ప్రజా సంఘాల అధ్వర్యంలో పట్టణాలు, నగర పంచాయతి లలో ప్రజలపై పన్నుల భారాలపై రద్దు చేసే వరకు పోరాడాతామని ,ప్రజలు పాల్గొనాలని కోరారు.ఈ నిరసన ధర్నాలో డి వై ఎఫ్ ఐ,,సి ఐ టి యు మహిళా,సి పి ఎం నాయకులు సిద్ది కోటిరెడ్డి, అంజిబాబు, లక్ష్మి ,రంగమ్మ, పద్మావతి , గోగు వెంకయ్య , ఈమని నాగేశ్వరరావు , ఉప్పు నారాయణ ,గర్నిపూడి జాన్ ,కోటిరెడ్డి, సాయి కృష్ణ , రవితేజ , సుబ్బారావు,తదితరులు పాల్గొన్నారు.

# వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి

## జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) నిశాంత్ కుమార్

అనంతపురం, జూన్ 17 జిల్లాలో సోలార్ పార్కుల ఏర్పాటు, టేకులేడు ఇండస్ట్రియల్ ఏరియా, హెచ్ఎన్ఎస్ఎస్ కింద వివిధ రిజర్వాయర్ లకు సంబంధించి, నేషనల్ హైవే కింద చేపడుతున్న వివిధ రహదారులు తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) నిశాంత్ కుమార్ ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి సోలార్ పార్కులు, టేకులేడు ఇండస్ట్రియల్ ఏరియా, హెచ్ఎన్ఎస్ఎస్ కింద వివిధ రిజర్వాయర్ లకు సంబంధించి, జాతీయ రహదారులు తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ విషయమై జిల్లాలోని ఆర్డీఓ లు, తహశీల్దార్ లతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ముదిగుబ్బ మండలంలో చేపడుతున్న సోలార్ పార్కుకు సంబంధించి ఈ నెల 22వ తేదీ లోపు భూ సేకరణ పూర్తిచేసి ప్రతిపాదనలు పంపించాలన్నారు. కంబదూరు మండలంలో చేపడుతున్న సోలార్ పార్కుకు సంబంధించి భూసేకరణ చేపట్టి పంపించిన ప్రతిపాదనల మీద లీజ్ అగ్రిమెంట్ లను వెంటనే పూర్తిచేయాలని, ఈ విషయమై సోలార్ అధికారులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. ముదిగుబ్బ, కంబదూరు మండలాల్లో ఏర్పాటు చేస్తున్న సోలార్ పార్కులకు సంబంధించి భూసేకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మానిటర్ చేస్తున్నారని, భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కింద చేపడుతున్న తోపుదుర్తి రిజర్వాయర్ కు సంబంధించి బండ్ పోర్షన్ పనులను జూలై నెల ఆఖరి కల్లా పూర్తి చేయాలన్నారు. దేవరకొండ రిజర్వాయర్ బండ్ పోర్షన్ పనులను జూలై 15 లోపు పూర్తి చేసేలా చూడాలన్నారు. ముట్టాల రిజర్వాయర్ కు సంబంధించి జూలై నెలాఖరుకల్లా భూసేకరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. తోపుదుర్తి, దేవరకొండ, ముట్టాల రిజర్వాయర్ లకు సంబంధించి భూసేకరణ డిక్లరేషన్ ప్రతిపాదనలు వేగంగా పూర్తి చేయాలని జేసీ ఆదేశించారు.చిలమత్తూరు మండలంలోని టేకులేడు ఇండస్ట్రియల్ ఏరియా (ఎస్ఈజెడ్)కు సంబంధించి భూసేకరణ వేగవంతంగా చేపట్టాలని చిలమత్తూరు తహసీల్దార్ ను జేసీ ఆదేశించారు. పది రోజుల్లోగా గుర్తించిన భూమికి సంబంధించి డాక్యుమెంట్ పరిశీలన చేయాలని ఏపీఐఐసీ జెడ్ఎంకు సూచించారు. అలాగే నేషనల్ హైవే కింద చేపడుతున్న ఎన్ హెచ్ 42 రహదారి, కదిరి బైపాస్ రోడ్డు, కళ్యాణదుర్గం - రాయదుర్గం మధ్యం వేస్తున్న నేషనల్ హైవే 544 డిడి తదితర వాటికి సంబంధించి భూసేకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జెసి ఆదేశించారు. హెచ్ఎల్సీ కింద పిఏబిఆర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించి భూసేకరణ పనులు చేపట్టాలన్నారు. భూసేకరణ పనులు పూర్తి చేయడం వల్ల ప్రాజెక్టులు వేగవంత ంగా పూర్తవుతాయని, వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ విషయమై తహశీల్దార్ లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్ఓ గాయత్రీ దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరప్రసాద్, రవీంద్ర, నేషనల్ హైవేస్ ఎస్ ఈ మురళీమోహన్, ఎన్ హెచ్ఏఐ పిడి మీనా, హెచ్ఎ న్ఎస్ఎస్ ఎస్ఈ వెంకటరమణ, హెచ్ఎల్సి ఎస్ఈ రాజశేఖర్, ఆర్అండ్బీ అధికారులు, వివిధ శాఖల ఈఈలు, డిఈ లు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు రాఘవుడి దర్శనం

## చాలా రోజుల తర్వాత తెరుచుకోనున్న మఠం తలుపులు మళ్లీ పూర్వవైభవం వ్యాపారుల కళ్ళలో ఆనందం

మంత్రాలయం( విభారె) మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్ర స్వామి బృంధావనం చాలా రోజుల తర్వాత మళ్ళీ భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీ మఠం అధికారులు పత్రికా ప్రకటన జారీ చేశారు. ఆరోగ్య శాఖ వారి సూచనల కనుగుణముగా శ్రీ మఠం పీఠాధిపతుల ఆదేశాల మేరకు శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనమునకు తేదీ.22-6-2021నుండి భక్తులకు ధర్శన భాగ్యం కల్పిస్తున్నట్టు తెలిపారు.భక్తులందరూ కోవిడ్ నిబంధనలను అనుసరించి,మాస్క్ ధరించి భౌతిక దూరమును పాటించాలని సూచించారు.స్వయముగా మంత్రాలయ క్షేత్రమునకు రాలేని భక్తులు శ్రీ మఠం వెబ్సైట్ లింక్ ద్వారా ఆన్లైన్ నందు దర్శనము సేవలయందు పాల్గొనవచ్చును.దర్శనము సమయము:-ఉదయం 6:00 నుండి మధ్యాహ్నం 2:00 వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి 9 రాత్రి వరకు ధర్శనం చేసుకోవచ్చు అని తెలిపారు. శ్రీ మఠం తలపులు తెరుస్తున్నారని అధికారులు ప్రకటించిన వెంటనే మంత్రాలయంలోని వ్యాపారస్తుల కళ్ళల్లో ఆనందం తొంగి చూసింది. చాలా రోజుల నుంచి వ్యాపారం లేక అల్లాడిపోతున్న వ్యాపారస్తులు ఈ వార్త విన్నవెంటనే ఆనందం వ్యక్తం చేశారు.మఠం తలుపులు తెరుసుకుంటే భక్తులు అధిక సంఖ్యలో మంత్రాలయంకు వస్తారని దీంతో వ్యాపారాలు కూడా జరుగుతాయని ఆశిస్తున్నారు.

# రెండేళ్లలో ఎన్నో గొప్ప నిర్ణయాలు: డిప్యూటీ సీఎం ధర్మాన

శ్రీకాకుళం శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలం పరిధిలో పరశురామ పురం గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకాన్ని (రీ సర్వే)ను డిప్యూటీ సీఎం,రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులతో అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లలో ఎన్నో చరిత్రాత్మకమైన గొప్ప నిర్ణయాలు సీఎం జగనన్న సారథ్యంలో ఈ ప్రభుత్వం తీసుకుందన్నారు. రీ సర్వే అలాంటిదే. మూడేళ్లలో రాష్ట్రంలో పూర్తి చేసి తీరుతాం. రికార్డుల స్వచ్చికరణ కచ్చితంగా చేపడతాం. రూ.983 కోట్లు సర్వే కు కేటాయించాము. సర్వే ఆఫ్ ఇండియా సహకారం తీసుకున్నాము. రీ సర్వే పూర్తయితే దేశంలోనే మన రాష్ట్రం గొప్ప ఆదర్శవంతంగా నిలబడుతుంది. చిన్న చిన్న లోపాలు కూడా రాకుండా రెవెన్యూ, సర్వే శాఖల్లోని 4500 మంది సిబ్బందికి శిక్షణ పూర్తి చేసాము. గత డిసెంబర్ 21న కృష్ణా జిల్లా తక్కెళ్లపాడు గ్రామంలో సీఎం చేతుల మీదుగా, రెవెన్యూ మంత్రిగా నేను ఈ పథకాన్ని ప్రారంభించడం జీవితంలో మర్చిపోలేని రోజు. గొప్ప మానవత్వం ఉన్న, మంచి మనసున్న నాయకుడు జగన్. సామాన్యుడి అభ్యున్నతికి నిరంతరం ఆలోచించే నాయకుడు జగన్ ఒక్కరే. రీ సర్వే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి. ఎవ్వరూ దీనిపై అపోహలు పడవొద్దు. చిన్న లోపం కూడా లేకుండా అత్యంత పకడ్బందీగా రీ సర్వే పథకాన్ని నిర్వహిస్తాం. ఈ కార్యక్రమంలో పాలకొండ ఎమ్మెల్యే కళావతి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాటకర్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ పీవో శ్రీధర్, మున్సిపల్ ఛైర్పర్సన్ రాధా కుమారి, ఎమ్మెల్సీ వర్మ, డీసీసీబీ మాజీ చైర్మన్ పాలవలస విక్రాంత్, ఆర్డీఓ కుమార్, సర్వే ఏడీ కే. ప్రభాకర్, ఏవీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మోస్ట్ డిజైరబుల్ బ్యూటీ.. ఆ విషయంలో అసలు తగ్గట్లేదుగా!



ఇటీవలి కాలంలో బిగ్ బాస్ బ్యూటీస్ కూడా సోషల్ మీడియా ద్వారా మోస్ట్ పాపులర్ సెలబ్రిటీస్ అయిపోతున్నారు. అసలు మొన్నటివరకు పరిచయం లేని ముఖాలు ఈరోజు మోస్ట్ పాపులర్ ఫేసెస్ గా వెలిగిపోతున్నాయి. కేవలం బిగ్ బాస్ ద్వారా ఫేమ్ పొంది ఏకంగా మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ గా సర్ప్రైజ్ చేసిన కుర్రబ్యూటీ దివి.. ఈ భామ బిగ్ బాస్ రాకముందు అసలు ఎవరో కూడా సరిగా తెలియదు. అలాంటిది ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీతో పాటు సినీ ప్రేక్షకుల నోళ్లలో కూడా అమ్మడి పేరు నానుతోంది అంటే అర్థం చేసుకోవచ్చు.ప్రస్తుతం అలాంటి క్రేజ్ ఎంజాయ్ చేస్తోంది దివి. ఇటీవలే హైదరాబాద్ టైమ్స్ మోస్ట్ డిజైరబుల్ ఉమెన్ గా టైటిల్ గెలిచి టాలీవుడ్ సెలబ్రిటీస్ అటెన్షన్ అందుకుంది. మహర్షి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన మోడల్ దివి. బిగ్ బాస్ నాలుగో సీజన్ కంటెస్టెంట్ గా మాత్రం బాగా సుపరిచితం. అలా బిగ్ బాస్ పుణ్యమా అని దివి టీవీ ప్రేక్షకులలో మంచి క్రేజ్ సంపాదించుకుంది. అందుకు తగ్గట్టుగానే బిగ్ బాస్ నుండి బయటికి రాగానే అదిరిపోయే అందాలషోతో ఫోటోషూట్స్ చేస్తూ సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. బిగ్ బాస్ కంటెస్టెంట్ గా పాపులర్ అయినటువంటి దివి అదే షో ద్వారా మెగాస్టార్ చిరంజీవి దృష్టిని కూడా ఆకర్షించింది.ఇటీవలే cనా అందం కంటే ఎక్కువగా జనాలు నా క్యారెక్టర్ ఇష్టపడతారు. నన్ను బ్యూటీ విత్ బ్రెయిన్ అన్నట్లుగా భావించాలని అనుకుంటున్నాను. అందం కాలంతో పాటు మారిపోతుంది. కానీ తెలివి ఎల్లప్పుడూ మీతోనే ఉంటుంది. కాబట్టి నేను ఎల్లప్పుడూ మరింత తెలివిగా ఉండాలని ప్రయత్నిస్తుంటాను అంటూ చెప్పుకొచ్చింది. తాజాగా అమ్మడి ఫోటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్టైలిష్ గాగ్ర టైప్ డ్రెస్ లో దివి గ్లామరస్ లుక్ అదిరిపోయిందనే చెప్పాలి. ఎల్లో - చాక్లెట్ - ఆరంజ్ కలర్ కాంబినేషన్ లో డిఫరెంట్ పోజులతో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం వయ్యారికి లక్షల్లో ఫాలోవర్స్ ఉన్నారు. వారికోసమే ఈ అందాలషో అంటోందట. ప్రస్తుతం వెబ్ సిరీస్ లు చేస్తోంది. చూడాలి మరి త్వరలో ఏదైనా పెద్ద సినిమాలో కనిపిస్తుందేమో..!

# అఖిల్ లక్కే లక్.. ఈ దెబ్బతో కమర్షియల్ హిట్ పక్కా

అక్కినేని అఖిల్ ఇప్పటికే మూడు సినిమా ల్లో నటించాడు. మొదటి సినిమా అఖిల్ డిజాస్టర్ అవ్వగా రెండవ సినిమా హలో పర్వాలేదు అనిపించినా కమర్షియల్ గా నిరాశ పర్చింది. మిస్టర్ మజ్ను మిశ్రమ స్పందన దక్కించుకుంది. నాల్గవ సినిమా ప్రముఖ సంస్థ గీతాఆర్ట్స్ వారి బ్యానర్ లో రూపొందింది. దాంతో ఖచ్చితంగా అఖిల్ నాల్గవ సినిమా మోస్ట్ ఎలిజబుల్ బ్యాచిలర్ లో స్టఫ్ ఉంటుందని అంతా నమ్ముతున్నారు. మూడు బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్ లు పడితే ఏ కొత్త హీరో అయినా కోలుకోవడం అంత ఈజీ కాదంటారు. కాని అఖిల్ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది.మూడు సినిమాలు నిరాశ పర్చినా కూడా నాల్గవ సినిమా ను గీతా ఆర్ట్స్ లో చేశాడు. ఇక అయిదవ సినిమాను ఏకంగా స్టార్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో చేయబోతున్న విషయం తెల్సిందే. ఇదే సమయంలో మైత్రి మూవీ మేకర్స్ వారు కూడా అఖిల్ తో సినిమాను షురూ చేయబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన చేయడం జరిగింది. అఖిల్ ఈ మూడు సినిమాల్లో ఖచ్చితంగా రెండు లేదా మూడు సినిమాలతో అయినా సక్సెస్ లు కొట్టే అవకాశం ఉందంటూ అక్కినేని అభిమానులు చాలా నమ్మకంతో ఉన్నారు.అఖిల్ మొదటి మూడు సినిమాల విషయంలో నిరాశ పర్చినా కూడా లక్ వల్ల వరుసగా మంచి ఆఫర్లు వస్తున్నాయి. ఇతర హీరోలకు ఇలాంటి పరిస్థితి వస్తే ఖచ్చితంగా వారి కెరీర్ విషయంలో




చాలా ఒడిదొడుకులు ఎదుర్కోవాల్సి వచ్చేది. కాని అఖిల్ కు ఉన్న బ్యాక్ గ్రౌండ్ కు తోడు లక్ కలిసి రావడం వల్ల పెద్ద బ్యానర్ లు స్టార్ డైరెక్టర్స్ అఖిల్ తో సినిమా లు చేస్తున్నారు. అక్కినేని వారి అభిమానులు అఖిల్ ను ఫ్యూచర్ స్టార్ గా భావించారు. వారు కోరినట్లుగానే అఖిల్ స్టార్ గా ఈ సినిమాలతో మారతాడేమో చూడాలి.

# ఆర్.ఆర్.ఆర్ కే అమ్మడి మొదటి ప్రాధాన్యత..!




యావత్ సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం ccఆర్.ఆర్.ఆర్cc. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ - రామ్ చరణ్ కలిసి నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్స్ అజయ్ దేవగన్ - ఆలియా భట్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే మెజారిటీ భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని కోవిడ్ సెకండ్ వేవ్ నేపథ్యంలో నిలిపివేశారు. అయితే ఇప్పుడిప్పుడే కేసులు తగ్గుముఖం పట్టి పరిస్థితులు సానుకూలంగా ఉండటంతో.. రాజమౌళి తిరిగి సెట్స్ మీదకు వెళ్లాలని ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. తదుపరి షెడ్యూల్ జూలై మొదటి వారంలో ప్రారంభమవుతుందని సమాచారం.cఆర్.ఆర్.ఆర్c సినిమాలో రెండు పాటలు కొంత టాకీ పార్ట్ మాత్రమే పెండింగ్ ఉన్నాయని తెలుస్తోంది. అందులో చరణ్ - అలియా లపై షూట్ చేయాల్సిన రొమాంటిక్ సాంగ్ ఒకటైతే.. మరొకటి ఎన్టీఆర్ - చెర్రీ లపై చిత్రీకరించాల్సిన పాట. ఇప్పుడు హీరోలిద్దరూ తిరిగి సెట్స్ లో అడుగుపెట్టడానికి రెడీగా ఉన్నారు. అలానే సీత పాత్రలో నటిస్తున్న ఆలియా కూడా cఆర్.ఆర్.ఆర్c చిత్రాన్ని ముందుగా కంప్లీట్ చేయాలని నిర్ణయించుకుందట. cగంగుబాయిc cబ్రహ్మాస్త్రc సినిమాల షూటింగ్స్ ని పక్కన పెట్టి టాలీవుడ్ డెబ్యూ చిత్రానికే ముందుగా డేట్స్ ఇవ్వనుందట.ఇప్పటికే రామ్ చరణ్ - అలియా భట్ లపై షూట్ చేయాల్సిన సాంగ్ కోసం సెట్ కూడా సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అలియా బిజీ షెడ్యూల్ ను పరిగణనలోకి తీసుకొని జక్కన్న కూడా వీలైనంత త్వరగా ఈ పాటను పూర్తి చేయాలని నిర్ణయించుకున్నారట. దీని తర్వాత తారక్ - చరణ్ లపై పాటను చిత్రీకరిస్తారు. షూటింగ్ రీ స్టార్ట్ అయిన తరువాత పరిస్థితులను బట్టి cఆర్.ఆర్.ఆర్c విడుదల తేదీని ప్రకటించే అవకాశం ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పది భాషలలో రిలీజ్ అయ్యే సినిమా కావడంతో అన్ని లెక్కలు వేసుకునే రాజమౌళి రిలీజ్ డేట్ ని ఖరారు చేయనున్నారు.

# ఆండ్రియా.. అందాల హాట్ షో!

సౌత్ ఇండియన్ యాక్ట్రెస్ ఆండ్రియా జెరెమియా అందరికి తెలిసే ఉంటుంది. కేవలం నటిగా మాత్రమే కాకుండా ఆండ్రియా ప్లే-బ్యాక్ సింగర్ గా బాగా



సుపరిచితం. ఎందుకంటే తమిళ - తెలుగు భాషల్లో నటిగా కంటే ముందే అమ్మడు గాయనిగా ప్రూవ్ చేసుకుంది. తమిళనాడులోనే పుట్టి పెరిగిన ఈ ముప్పై ఐదేళ్ల సోయగం విద్యాభ్యాసం మొత్తం చెన్నైలోనే పూర్తి చేసింది. చిన్నప్పటి నుండే సంగీతం పై మక్కువతో క్లాసికల్ మ్యూజిక్ నేర్చుకుని అలాగే పలు స్టేజి షోలలో కూడా పాల్గొందట ఆండ్రియా. తర్వాత 2006లో ఓ కాఫీ యాడ్ ద్వారా యాక్టింగ్ ప్రారంభించి.. నటిగా cపచ్చకిలి ముత్తుచారంc సినిమాతో తమిళంలో డెబ్యూ చేసింది.ఆ తర్వాత డైరెక్టర్ సెల్వరాఘవన్ తెరకెక్కించిన యుగానికి ఒక్కడు సినిమాతో అమ్మడి కెరీర్ ఊపందుకుంది. అలా తమిళంలో యాక్టింగ్ చేస్తూనే సింగింగ్ కూడా కంటిన్యూ చేసింది. తెలుగులో ఆండ్రియా చాలా పాటలు పాడింది. ముఖ్యంగా రాఖీ సినిమాలోని జరజరా.. కింగ్ లో నేను నీ రాజా.. ఇలా ఎక్కువగా డిఎస్పీ మ్యూజిక్ లో పాడింది. మంచి ఫేమ్ కూడా అందుకుంది. కానీ నటిగా మాత్రం తెలుగులో తడాఖా సినిమాతో డెబ్యూ చేసింది. ఈ భామకు తెలుగులో అదే ఫస్ట్ అండ్ లాస్ట్ మూవీ అని చెప్పాలి. ఎందుకంటే ఆ సినిమా తర్వాత డబ్బుడ్ సినిమాలతో కనిపించింది. కానీ డైరెక్ట్ తెలుగు ఫిల్మ్ మాత్రం మళ్లీ రాలేదు.ఇక ఇప్పుడిప్పుడే మళ్లీ బిజీ అవుతుంది ఆండ్రియా. అయితే ఇప్పటికే పలు అఫైర్స్ తో వార్తల్లో నిలిచింది. అవి నిజమేనని కూడా ఒప్పుకుంది. కానీ ఆమె రిలేషన్ షిప్స్ ఒకటి కూడా నిలవలేదు. ఇదిలా ఉండగా.. సినిమాల్లో గ్లామర్ షో చేయడంలో ఈ భామ ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. అందుకే సినిమాల్లో గ్లామరస్ అందాల ఆరబోతతో పాటు అదిరిపోయే ఫోటోషూట్స్ ద్వారా కూడా కుర్రాళ్లకు వినోదం పంచుతుంది. సోషల్ మీడియాలో ఈ వయ్యారి సొగసులకు సూపర్ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఆండ్రియా ఓ స్టైలిష్ డ్రెస్ లో హాట్ షో చేసింది. టాప్ టు బాటమ్ బ్లాక్ డ్రెస్ లో వయ్యారి వేడిరేపుతోంది. హాట్ లుక్స్ లో ఆండ్రియాను చూస్తూ ఫ్యాన్స్ అందమైన కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆండ్రియా గ్లామరస్ పిక్ నెట్టింట వైరల్ అవుతోంది.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**